



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY







SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 278 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 26 జూన్ 2025 పేజీలు : 12 వెల : 2/-


## గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ
# కేంద్రంగా అమరావతి



- 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు
- దేశానికి దిక్సూచిగా అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్
- కర్టెన్ రైజర్ కార్యక్రమంలో క్వాంటం టెక్నాలజీ నిపుణుల అభిప్రాయం
- జూన్ 30 తేదీన అమరావతి క్వాంటం వ్యాలీ, క్వాంటం టెక్నాలజీలపై వర్క్ షాప్
- నేషనల్ వర్క్ షాప్ లో అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాధాన్యాలను అవిష్కరించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ జూన్ 25:**
గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతిని మార్చేందుకు ఉన్న అవకాశాలపై అమరావతి క్వాంటం వ్యాలీ, క్వాంటం టెక్నాలజీలపై నేషనల్ వర్క్ షాప్ ను ప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సన్నాహకంగా విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ నిర్వహించింది. జూన్ 30 తేదీ విజయవాడలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం టెక్నాలజీలపై భాగస్వాములను ఒక్క చోటకు చేర్చేలా ఈ నేషనల్ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. ఒక్క రోజు నిర్వహించే వర్క్ షాప్ లో క్వాంటం హార్డ్ వేర్ సహా కీలకమైన అంశాలపై నిపుణులతో రౌండ్ టేబుల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వర్క్ షాప్ లో ఐబీఎం, టీసీఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి ఆయోగ్ సహా వివిధ ఐఐటీల నుంచి ప్రొఫెసర్లు, నిపుణులు, గ్లోబల్ లీడర్లు ప్లీనరీ సెషన్లకు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం వ్యాలీ ఏర్పాటులో రాష్ట్ర ప్రాధాన్యతలను వివరించనున్నారు. దీనిపై అమరావతి డిక్లరేషన్ను అధికారికంగా విడుదల చేయనున్నారు. అలాగే క్వాంటం స్టార్టప్, క్వాంటం డిక్లరేషన్ బుక్ ను కూడా సీఎం ఆవిష్కరించనున్నారు. ఈ అంశంపై విజయవాడలో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి - మిగతా3లో



## జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలని వైఎస్ షర్మిల డిమాండ్

- సింగయ్య మృతి ఘటనలో జగన్‌పై ఏపీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- మూడు కార్లకే అనుమతి ఉంటే, వేల మందితో ఎలా పర్యటిస్తారని ప్రశ్న
- ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జగన్ పట్టించుకోలేదని ఆరోపణ
- జగన్ తీరుపై పోలీసుల నిర్లక్ష్యంపై కూడా షర్మిల విమర్శలు
- జగన్ పర్యటనలు, ప్రదర్శనలు నిషేధించాలని డిమాండ్

## అణు కేంద్రాలపై దాడులు.. తీవ్ర నష్టాన్ని అంగీకరించిన ఇరాన్



- ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు
- మూడు కీలక అణు కేంద్రాలు ప్రధాన లక్ష్యం
- మా అణు కేంద్రాలకు తీవ్ర నష్టమన్న ఇరాన్
- నష్టాన్ని ధ్రువీకరించిన ఇరాన్ విదేశాంగ శాఖ
- దాడులను ఖండించని ఐఏఈఏపై ఇరాన్ ఆగ్రహం



## "యోగాంధ్ర"పై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు.. దేశానికే ఆదర్శమన్న ప్రధాని

- కేంద్ర కేబినెట్ సమావేశంలో "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కృషిని కొనియాడిన ప్రధాని
- ఇంత భారీ యోగా కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని మోదీ వ్యాఖ్య
- యోగాంధ్ర నివేదికను ఇతర రాష్ట్రాలకు పంపుతామన్న కేంద్రం
- విశాఖ యోగా దినోత్సవంలో 3 లక్షల మందితో గిన్నిస్ రికార్డ్
- గిరిజన విద్యార్థుల సూర్య నమస్కారాలకూ మరో గిన్నిస్ రికార్డ్



## ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు

- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్
- రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది

## ప్రజలు మనపై బాధ్యత పెట్టారు,
# జాగ్రత్తగా పని చేయాలి

- మచిలీపట్నం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే మచిలీపట్నం
- పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని జూలై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి
- ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం
- వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు
- మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్



**అమరావతి**
రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు మనమైన ఎంతో నమ్మకంతో ప్రజలు మనపై బాధ్యత పెట్టారని, కష్టపడి ప్రజాసమస్యలు పరిష్కరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే మచిలీపట్నం. ఇక్కడ ఎప్పుడైతే గెలిచామో అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించాం. మంత్రి కొల్లు రవీంద్రపై గత ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా టీడీపీ కోసం, చంద్రబాబునాయుడు గారికోసం నిలబడ్డారు. మచిలీపట్నంలో అక్రమ కేసులతో ఎంత వేధించినా పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయాన్ని సాధించి పెట్టిన కార్యకర్తలకు నమస్కారాలు. నేను ఈ రోజు మచిలీపట్నం వస్తుంటే అడుగడుగునా పోలీసులు ఉన్నారు. - మిగతా3లో



## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

- గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది
- హోంమంత్రి వంగలపూడి అనిత
- ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నాం
- పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా

**అమరావతి**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. బుధవారం ఏపీ సచివాలయంలో హెూం మంత్రి అనిత - మిగతా3లో



## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్

- శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ ఆమోదం
- పుణె మెట్రో రైలు విస్తరణకు ఆమోదం



## ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

- నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు
- కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది.
- భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి

# రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో

- క్యూఆర్ కోడ్‌తో ఇక ఇంటింటికీ బాబు మోసాలు..
- ప్రారంభించిన వైఎస్ జగన్
- రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం అవుతోంది
- ఇంత తక్కువ వ్యవధిలో ఒక ప్రభుత్వంపై వ్యతిరేకత
- ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు
- అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది



**గుంటూరు**
వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల టైంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు. అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' పేరుతో ఐదువారాల పాటు బృహత్తర కార్యక్రమం జరపాలని ఆయన నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇంటింటికీ దాన్ని చేర్చేలా కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం అవుతోంది. ఇంత తక్కువ వ్యవధిలో ఒక - మిగతా3లో

# ప్రజలు మనపై బాధ్యత పెట్టారు, జాగ్రత్తగా పని చేయాలి

-మొదటిపేజీ తరువాయి

మనపై అక్రమ కేసులు పెట్టిన వారే మనకు సెల్యూట్ కొట్టారంటే అదీ ప్రజాస్వామ్య గొప్పదనం. చంద్రబాబు గారి మొండిధైర్యం మామూలుది కాదు. 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన వ్యక్తి. 2014-19 మధ్య చంద్రబాబు గారు కట్టిన బ్లాక్ లోనే ఆయనను అక్రమంగా నిర్బంధించారు. జైలు నుంచి చంద్రబాబునాయుడు గారు పులిలా బయటకు వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మనకు సెల్యూట్ లు కొడతారు. పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు. పార్టీ కోసం కంటిచూపు పోగొట్టుకున్న చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్యలే మనకు ఆదర్శనం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి.



### ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం

దేశంలో ఏ పార్టీకి రానివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. పెద్దఎత్తున కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఈ ఏడాది నిరుద్యోగ భృతి మొదలుపెడుతున్నాం. భూమి కన్నా ఎక్కువ భారం మోసేది మహిళ. వారిని గౌరవించాలనేది టీడీపీ నినాదం. మహిళలను గౌరవించాలనేది ముందు మన ఇంట్లో మొదలవ్వాలి. 50శాతం పనులు మగవారు, 50శాతం పనులు ఆడవారు చేయాలని పాఠ్యాంశాల్లో పెట్టాం. జులై 5న మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలి. ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లు అందించాం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల అకౌంట్లలో జమచేస్తాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగ పెన్షన్ రూ.6వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం.

### కూటమి ప్రభుత్వ అభివృద్ధిని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలి. జులై 2 నుంచి సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టూ డోర్ ప్రచారం చేయాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం. ఇకపై ప్రతి ఒక్కరు నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలి. కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నేను అది చూసుకుని వెళ్లకుండా ముందుగా కార్యకర్తలతో సమావేశం అయ్యాను. ఇకపై నేతలందరూ నియోజకవర్గ పర్యటనల్లో కార్యకర్తలతో భేటీ కావాలి.

### వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నేత ఇప్పటికీ ప్రజలను కలుసుకోవడం లేదు. కార్యకర్తలను కలవడం లేదు. రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్ రూమ్ లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం. పార్టీ నేతలు, కార్యకర్తలకు అహంకారం వద్దు. సౌమ్యంగా ఉండాలి. అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

### ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్ర సహకారం వల్లే మనం ముందుకు వెళ్లగలుగుతున్నాం. ఏపీ అన్ని కోరికలను ప్రధాని నరేంద్ర మోదీ గారు తీరుస్తున్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో 3 లక్షల మంది యోగసనాలతో గిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టించి మోదీ గారికి కానుకగా ఇచ్చాం. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయి. కూటని బలోపేతం చేద్దాం. ప్రభుత్వం, పార్టీ జోడెద్దుల బండి. రెండింటినీ నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జోనల్ ఇంఛార్జ్ మంతెన సత్యనారాయణ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్. సాయిరాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు. అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారాయన. చంద్రబాబునాయుడు.. ఈ వ్యతిరేకత మధ్య, ప్రజలకు మంచి చేయాల్సింది పోయి, ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారు. అందుకే ఈరోజు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు, అణిచివేత చూస్తున్నాం. రెడ్‌బుక్ పాలన చూస్తున్నాం. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోంది. మన 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించాం. పార్టీ చూడకుండా మంచి చేశాం. అదే ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది ఏమిటంటే, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, విచ్చలవిడిగా అన్యాయాలు కనిపిస్తున్నాయి.



### అన్ని వ్యవస్థలు విధ్వంసం

మన ప్రభుత్వంలో ఎప్పుడూ చూడని విధంగా విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు, పాలనలో పూర్తి పారదర్శకత చూపాం. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించాం. ఇలా ఎన్నో మార్పులు చూశాం. కానీ చంద్రబాబు ఈ ఏడాది పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతుంది.

### రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో.. ఉద్దేశమిదే

ఏడాది పాలనలో చంద్రబాబు వల్ల ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? ఈ ఏడాది కూడా పథకాలు లేవు కాబట్టి, ఇంకా ఎంత నష్టం జరుగుతోంది. మరోవైపు మన ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంతెంత ప్రయోజనాలు అనేది చెప్పాలి. చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలి. చంద్రబాబు తానిచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా, అన్నీ అమలు చేశామని చెబుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటున్నాడు. ఈరోజు ఇక్కడ ఒక కార్యక్రమం ప్రారంభం. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పాడు? ఇప్పుడు ఎలా మోసం చేస్తున్నాడు? అన్నింటిపై గ్రామ గ్రామాన, తీసుకుపోయేదే ఈ కార్యక్రమం. దీని పేరు.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' అదే తెలుగులో.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..'

### చంద్రబాబు హామీలు. బాండ్లు

ఎన్నికల ముందు చంద్రబాబు ఏమన్నాడు? జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నాడు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానన్నాడు. %-% ఆ మాటలు చెప్పడమే కాకుండా, ప్రతి ఇంటికి తన నాయకులు, కార్యకర్తలను పంపించి.. ఆ కుటుంబం వద్దనే వారు కూర్చుని, మిస్డ్ కాల్ ఇప్పించారు. దాంతో ఓటీపీ వచ్చింది. దాన్ని ఎంటర్ చేయగానే, ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత వస్తుంది? అన్న వివరాలతో బాండ్ వస్తుంది.

చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ రూపంలో ఇంటింటికీ చేర్చాలి

దానిపై ఏమని ఉంటుంది అంటే..

చంద్రబాబునాయుడు అనే నేను, మన రాష్ట్ర ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ఆయన, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ సంతకం చేశారు. ఇంకా ఏయే పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంతెంత వస్తుంది.. అంటూ పథకాలు వివరించారు. తల్లికి వందనం కింద ఇంత, అన్నదాతా సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి.. ఈ పథకాల కింద మీరు అర్హులయ్యారు. మీకు 2024 జూన్ నుంచే ఆ మొత్తం అందుతుంది.

### ప్రలోభాలు. పచ్చి మోసం

ఏపీ ప్రజలకు ఇలా బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, చంద్రబాబు అండ్ కో పచ్చి మోసం చేశారు. అవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రస్తావిస్తున్నాం. అందుకే ప్రజలంతా డిమాండ్ చేయాలి. మాకు జూన్ 2024 నుంచి ఇస్తామన్నావు. కానీ ఇవ్వలేదు. మాకు ఇంత బాకీ ఉన్నావు. మరి ఈ ఏడాది ఎప్పుడిస్తున్నావు? అంటూ ప్రజలు చంద్రబాబును నిలదీయాలి. అడగాలి.

### ఇవన్నీ ఎగ్గొట్టారు

ఒకవైపు అన్ని పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి త్రైమాసికానికి ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరు త్రైమాసికాలు పెండింగ్. అలా రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.4200 కోట్లు. కానీ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మరోవైపు వసతి దీవెన కింద ఏటా రూ.1100 చొప్పున రెండేళ్లకు రూ.2,200 కోట్లు. పెండింగ్. ఆరోగ్యశ్రీ. నెలకు రూ.300 కోట్లు. అలా ఏడాదికి రూ.3,600 కోట్లు బకాయిలు. దీంతో నిరుపేదలకు పథకంలో వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య ఆసరా లేనే లేదు. చేయూత, ఆసరా.. ఇలా ఏ పథకం లేదు. వ్యవసాయం తిరోగమనం. ఎక్కడా పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేనే లేదు.

### ఐదు వారాల కార్యక్రమం

వీటన్నింటి మధ్య.. మనం రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం. ఈ కార్యక్రమాన్ని 5 వారాలు చేద్దాం. తొలుత పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు. వీళ్లు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంతెంత నష్టపోయిందో వస్తుంది. ఆ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఆ స్థాయి నాయకుల ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. అందరికీ అర్థమయ్యేలా వివరించాలి. ఇందులో గ్రామ కమిటీలను ఇన్‌వాల్వ్ చేయాలి. ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడే ఎక్కడైనా మండల, గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి కాకపోతే.. దాన్నీ పూర్తి చేయాలి. 5 వారాల ఈ కార్యక్రమం జరిగే నాటికి గ్రామస్థాయిలో కూడా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి. చంద్రబాబు పచ్చి మోసాలు ప్రజలకు వివరించడమే మన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే.. ప్రజాగళం. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయి. అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయి. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుంది. అన్ని పథకాల ద్వారా ఆ ఇంటికి (పథకాల వారీగా) నెలకు ఎంతెంత చొప్పున, ఏడాదికి ఎంత వస్తుంది?. అలా 5 ఏళ్లలో ఆ ఇంటికి మొత్తం ఎంత నగదు అందుతుంది.. అని చెబుతూ సంతకాలు చేసి మరీ ప్రతి ఇంటికి బాండ్ పంపారు. కానీ ఒక్క రూపాయి కూడా అందలేదు. ఆ బాండ్ల మీద చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలతో పాటు, వాటిపై పార్టీ నాయకుల సంతకాలు పెట్టి, ఇంటింటా పంచారు. అవన్నీ రెడీగా పెట్టుకోండి. మీ ఇంటికి టీడీపీ నాయకులు రాగానే నిలదీయాలి. గత ఏడాది నుంచి ఇంత బాకీ. ఈ ఏడాది ఇంకా ఎంత రావాలి అనేది తెలియజేయాలి. ఇవే కాకుండా, చంద్రబాబు గత ఎన్నికల్లో ఏం చెప్పారు? పథకాల వారీగా వివరిస్తూ.. వాస్తవానికి ఇప్పుడు ఏం చేస్తున్నారు?. తల్లికి వందనం మొదలు ఉచిత బస్సు వరకు అన్నీ నేను మాట్లాడిన మాటలు.. పక్కనే చంద్రబాబునాయుడివి నాటి మాటలు చూపుతూ.. సూటిగా ప్రశ్నించేలా ఈ కార్యక్రమం ఉంటుంది.

### ప్రజలతో మమేకం కావాలి

ఏడాది గడిచింది. హనీమూన్ పీరియడ్ ముగిసింది. ఇక నుంచి యుద్ధం చేయాల్సిందే. కాబట్టి అందరినీ కలుపుకుపోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఇది ఎమ్మెల్యే అభ్యర్థులకు చాలా కీలకం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలి. వారికి అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలపై పోరాడాలి. అప్పుడే మనం సత్తా చూపగలం.

### ఇది రాక్షస రాజ్యం. అందుకే..

ప్రజా సమస్యలపై మనం పోరాడాలి. వారితో మమేకం కావాలి. ఎందుకంటే ఇది రాక్షస రాజ్యం. ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడం లేదు. కలెక్టర్ల దగ్గరకు పోయినా, ప్రయోజనం ఉండడం లేదు. కాబట్టి, మనం ప్రతి చోటా, ప్రతి క్షణం ప్రజలతో మమేకం కావాలి. వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి. కృషి చేయాలి. చివరగా.. ఈనెల 4న 'వెన్నుపోటు దినం' బాగా చేశారు. మీ అందరికీ నా అభినందనలు. మొన్నటి యువతపోరు చాలా చోట్ల బాగా జరిగింది. వారందరికీ కూడా నా అభినందనలు అని వైఎస్ జగన్ కేడర్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు హాజరయ్యారు.

## గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, టీసీఎస్ సలహాదారు, జాతీయ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్, ఐబీఎం సంస్థ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ, ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందడుగు వేస్తోందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్

రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రాజధాని అమరావతిలో ప్రఖ్యాత ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటరును అమరావతిలో ఏర్పాటు చేయనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇన్ స్టాల్ చేయనుంది. ఇక దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక మరో సంస్థ టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రీడ్ కంప్యూటింగ్ సొల్యూషన్సును అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి రంగం సహా వేర్వేరు రంగాల్లో సేవలు అందించేలా ఈ క్వాంటం వ్యాలీ సిద్ధం కానుంది. 2026 జనవరి నాటికి అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి సేవలందిస్తుందని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ "అమరావతిలో 2026 జనవరి నాటికి భారత దేశ మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభం అవుతుంది. ఏపీతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, అగ్రిటెక్, మెడ్ టెక్ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ సేవలు వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నుంచి పనిచేసేందుకు ఆస్కారం ఉంది. స్టార్టప్ లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కూడా క్వాంటం వ్యాలీ పార్క్ ద్వారా వస్తాయి. ఏపీలో యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్యాలు కూడా కల్పిస్తాం. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ద్వారా ఉద్యోగాలు పోతాయన్నది అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే అమరావతి క్వాంటం వ్యాలీ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ఉద్పాదక పెంచుతుంది. తద్వారా సంపద, సమృద్ధి సాధించే అవకాశం ఉంటుంది" అని కాటంనేని అన్నారు.

### క్వాంటం రివల్యూషన్ అందిపుచ్చుకునే మొదటి రాష్ట్రం ఏపీ

క్వాంటం టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే తొలిరాష్ట్రంగా ఏపీ అవతరిస్తుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. సమీప భవిష్యత్తులో ఊహించనంత వేగంగా క్వాంటం టెక్నాలజీ జనజీవితంలోకి వచ్చేస్తుందని స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ "క్వాంటం కంప్యూటింగ్ అనేది చాలా వేగంతో, ఖచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చాలా సంస్థలు అత్యంత భద్రమైన క్వాంటం క్రిప్టోగ్రఫీకి మారుతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య ఇలా వేర్వేరు రంగాల్లో విస్తృతంగా క్వాంటం వినియోగంలోకి వచ్చేస్తోంది. నెలలు, ఏళ్లు పాటు పట్టే పరిశోధనా సమయం క్వాంటం టెక్నాలజీతో నిముషాలు, గంటల్లోకి వచ్చేస్తుంది. పరిశోధన, ఉత్పత్తుల రూపకల్పన చేసే విధంగా క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. రాష్ట్రంలోని యువత ఐటీ రంగంలో నిష్ణాతులు కాబట్టి ఈ రివల్యూషన్ ను అందిపుచ్చుకుని లీడ్ చేయగల సత్తా ఏపీకి ఉంది. ఇప్పుడే ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే ఏపీ కీలకమైన స్థానానికి చేరుతుంది. క్వాంటం టెక్నాలజీ, క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై దేశం అంతా ఇప్పుడు ఏపీ వైపు, అమరావతి వైపు చూస్తోందని" అని ప్రద్యుమ్న వివరించారు.

### దేశానికి దిక్సూచిగా అమరావతి క్యాంటం వ్యాలీ పార్క్

విద్యా, వైద్యం, రక్షణ రంగాలు, ఫార్మా, ఉత్పాదక రంగాలకు క్వాంటం టెక్నాలజీ ఊహించలేనంత ప్రయోజనకారి అవుతుందని ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి హాజరైన క్వాంటం టెక్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్ పై పరిశోధనలు సాగుతున్నాయని టీసీఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ అన్నారు. ఔషధాల పరిశోధన, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ వినియోగం చేయొచ్చని తెలిపారు. అలాగే స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తృత సేవలు అందిస్తోందని వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతోందని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ పార్క్ దేశానికి ఓ దిక్సూచిగా మారుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వినియోగంతోపాటు ఆ రంగంలో పెట్టుబడులు విస్తృతంగా పెరుగుతున్నాయని ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటు ఓ కీలక పరిణామం అన్నారు. 2029 నాటికి స్టార్లింగ్ అనే ఓ భారీ స్థాయి క్వాంటం కంప్యూటింగ్ సిస్టం ఐబీఎం రూపొందిస్తోందని తెలిపారు. దేశంలోనే అతిపెద్దదైన క్వాంటం కంప్యూటరును అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. అలాగే లాజిస్టిక్స్, సప్లై చైన్, మాన్యుఫాక్చరింగ్, హెల్త్ కేర్, రోబోటిక్స్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ ప్రధాన పాత్ర పోషించనుందని ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు తెలిపారు. రిస్క్ ఎనాలిసిస్, క్లైమేట్ చేంజ్, క్రిప్టోగ్రఫీ ఆప్టిమైజేషన్ లాంటి అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తరిస్తోందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీ సెంటర్లో ఐబీఎం, టీసీఎస్ సంస్థలతో కలిసి ఎల్ టీఐ మైండ్ ట్రీ కూడా భాగస్వామ్యం వహిస్తోందని తెలిపారు.

## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని తెలిపారు హోం మంత్రి అనిత.

### ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా..

పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకూ సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రా%శీ%డ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు హోం మంత్రి అనిత.

### విధ్వంసాలను రెచ్చగొడుతున్నారు...

ఎమర్జెన్సీ విధించిన రోజునే జగన్ ప్రజావేదిక కూల్చారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. విధ్వంసాలను మళ్లీ రెచ్చగొట్టేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనే నడిచిందని ఆక్షేపించారు. ఇప్పుడు నీతులు చెబుతున్న జగన్‌కు గత ఐదేళ్ల విధ్వంసాన్ని అతనికే గుర్తు చేయాలని అన్నారు. నోటి పారుదల శాఖ నుంచి అంబటి రాంబాబు ఇంకా బయటకు రానట్లున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు.

### గంజాయిపై ఉక్కుపాదం..

అంతకుముందు... సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు హోం మంత్రి అనిత. గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 26 జూన్ 2025

www.viswamvoice.com









# ధాన్యం సొమ్ములు విడుదల చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం

**జిల్లాలో రైతులు, కౌలు రైతుల ఆందోళన.. రైతులను రాజు చేయొద్దు రారాజు చేయొద్దు**

**48 గంటల్లో మా ఖాతాలకు సొమ్ములు జమ చేయండి**

**45 రోజులు అవుతున్న రైతులు ఖాతాలో ఒక్క రూపాయి జమ కాలేదు**

**ఎన్డీఏ ప్రభుత్వం 48 గంటల్లో సొమ్ములు జమ చేస్తామన్న మాట నిలబెట్టుకోండి**

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని రైతులు ఆరుగాలాలు కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాలకు మేరకు దళారులను కాదని సీఎంఆర్ కి అమ్మడం జరిగింది ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యాలు ను రైతులు అమ్మిన వెంటనే 48 గంటల్లో వారి ఖాతాలోకి ధాన్యం సొమ్ములను జమ చేస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం ఇచ్చిన హామీని నమ్మి రైతులు, కౌలు రైతులు వారి యొక్క ధాన్యాన్ని సిఎంఆర్ ద్వారా రైస్ మిల్ కు అమ్మకాలు జరిపి సుమారుగా 45 రోజులవుతున్న రైతుల ఖాతాలో సొమ్ములు జమ కాలేదని లబోదిబోమంటూ అర్జీలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ క్రమంలోనే రైతులను విశ్వం వాయిస్ దినపత్రిక ప్రతినిది పలకరించగా వారి నుంచి స్పందన ఈ విధంగా వచ్చింది దేశంలో రైతే రాజు, జై జవాన్ జై కిసాన్ అంటూ సూక్తులు చెప్పడానికి చాలా బాగుంటాయని కానీ మా రైతుల యొక్క కష్టాలు ఏ ప్రభుత్వం వచ్చినా బాగుపడటం లేదని వారి యొక్క ఆవేదన వెల్లబుచ్చుతూ రైతులను రాజు చేయొద్దు రా రాజు చేయొద్దు మేము అమ్మిన ధాన్యాలకు సొమ్ములు జమ చేస్తే చాలు అంటున్నారు గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆర్బికేలకు ధాన్యాలను అమ్మి సొమ్ములు కోసం రెండు నెలలు గడిచిన విడుదల కాకపోవడంతో గతంలో ఖరీఫ్ సీజన్లో క్రాఫ్ హాలిడే ప్రకటించమని అలాగే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రైతులు అమ్మిన ధాన్యాలకు సొమ్ములను వెంటనే 48 గంటల్లో విడుదల చేసి రైతులను ఆదుకుంటామని వెల్లడించారు కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న రైతుల బ్రతుకుల్లో మార్పులు కనపడలేదని రబీ సీజన్లో అమ్మిన ధాన్యం 48 గంటల్లో మా ఖాతాల్లో జమవుతాయని ఆశించాము కానీ మా ఆశలు నిరాశలయ్యాయని 48 గంటలు అన్న ప్రభుత్వం 45 రోజులు గడుస్తున్న రవి సీజన్లో సీఎంఆర్ కి అమ్మిన డబ్బులు మా ఖాతాలకు జమ కాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో లబోదిబోమంటున్నామని ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని ఒకపక్క కోత మిషన్ వాళ్లు మరొకపక్క పనులు చేసిన కూలీలు ఇంకొకపక్క ఎరువులు కొట్టు వాళ్ళు ప్రతిరోజు ఇంటికి వచ్చి పదే పదే అడుగుతూ ఇబ్బంది పెడుతున్నారని దిక్కుతోచని స్థితిలో అప్పులు చేసి వారికి ఇవ్వటం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు వీటన్నికి పోగా మిగిలిన సొమ్ములు వడ్డీకి పోతాయని వ్యవసాయం మీద ఆధారపడి మా కుటుంబాల జీవనాధారం ఉందని పిల్లల్ని స్కూల్ కి పంపించాలన్న, మేము కడుపునిండా తినాలన్నా ధాన్యం అమ్మిగా వచ్చిన సొమ్ములతో వరి కోత మిషన్, ఎరువులు కొట్టు, కూలీలకు సరిపెట్టుకుని మరొక పక్క పిల్లలకు ఫీజులు కి కట్టుకుంటూ జీవితాన్ని వెల్లబుచ్చుతున్నామని 45 సంవత్సరాల వచ్చేసరికి ప్రతీ రైతుకు బిపి ,షుగర్ ,కొలెస్ట్రాల్ వస్తున్నాయని బిల్లలు కొనుక్కునేందుకు కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా కష్టాలు గట్టిక్కు తాయని అనుకున్నాం కానీ ఆ కష్టాలు కష్టాలు లాగే ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఆదుకోవాలని కోరుతూ ప్రతి రైతుకు 45 సంవత్సరాలు వచ్చినవారికి పెన్షన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు



ఈవిషయం పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఓలేటి బోస్ బాబు ను వివరణ అడగగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల కోసం జిల్లాలో వ్యవసాయ పనిముట్లను, స్ప్రేలు, బ్యాటరీ స్ప్రేలు, రోటోవేటర్, ఖుషి ట్రాక్టర్లు రకరకాల పనిముట్లను మండలాల వారీగా ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు తో సంప్రదింపులు చేసి 45 రోజుల్లో 541 పనిముట్లను రైతులు కి కలెక్టర్ వారి ఆధ్వర్యంలో డిస్ప్లే చేసి ప్రారంభించి , నియోజకవర్గ శాసనసభ్యులతో రైతులకు అందించారని అలాగే ధాన్యం సొమ్ములు విడుదలపై కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లి తొందర్లోనే రైతు ఖాతాల్లో జమ అయ్యేలా చూస్తామని తెలియజేశారు





# అధిక వర్షాలతో పొంచి ఉన్న ముప్పు ముందు జాగ్రత్తలతో తప్పును

## రైతులు నారుమడి లో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఎండుఆకు తెగులు నివారణ, ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ యం నందకిషోర్

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ 2025 కు గాను 65,940 హె.విస్తీర్ణంలో వరి పంట సాగు చేయటకు ఊడు పద్ధతి,ఎదజల్లు పద్ధతిలో సాగు చేయుటకు రైతులు సన్నాహాలు ప్రారంభించగా, జూన్ లో గోదావరి కాలువ నీరు విడుదల, వర్షాల ప్రారంభంతో రైతులు వరి నారుమళు ్ళ వేయడానికి సిద్ధమయ్యారు, ఇప్పటికే కొన్నిచోట్ల రైతులు నారుమడులు పోసి వున్నారు, చాలా ప్రాంతాలలో వరి నారుమడి దశలో మరి కొన్ని ప్రాంతాలలో వరి నారుమడి తయారీకి సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా, చల్ల గాలులతో కూడిన చిరుజల్లులు,తక్కువ ఉష్ణోగ్రతలు,ఎక్కువ తేమ శాతం కలిగి ఉన్న పరిస్తితులలో, వరి నారుమడి దశలో తెగుళ్లు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యం. నందకిషోర్ రైతులకు అవగాహన కల్పిస్తూ,పలు సూచనలు చేశారు, ఈ సూచనలు పాటించటం ద్వారా ఆరోగ్యమంతమైన వరి నారు మడులను తయారు చేసి, ఆరోగ్యవంతమైన వరినారును పెంచవచ్చని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

మొదటిగా వరి నారుమడిని 3 విడతలుగా దమ్ము చేసి చదును చేసి, కొంచెం ఎత్తుగా,నారుమడి లో నీరు నిలబడకుండా వుండేటట్లు, నీరు పెట్టటానికి,తీయటానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలి.

5 సెంట్ల వరి నారుమడికి పశువుల పెంటతో పాటు, 6 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్, 2 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వేసి నారుమడి పొలాన్ని తయారు చేసుకోవాలి.



నారుమడిలో విత్తనం చల్లే ముందు శిలీంధ్ర నాశిని “కార్బెండజిమ్ 3 గ్రా., లేదా సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్ 8 గ్రా. ఒక కిలో విత్తనాకిని చొప్పున పట్టించి విత్తన శుద్ధి చేసి నారుమడి లో చల్లు కోవాలి.

ప్రతీ 5 సెంట్ల నారు మడికి, విత్తనం చల్లే ముందు 2 కిలోల యూరియా,విత్తనం చల్లిన 7నుండి10 రోజులకి మరో 2 కిలోల యూరియా వేసుకోవాలి. అధిక వర్షాల వల్ల నీట మునిగిన వరి నారుమడి లో ఎక్కువగా నిల్వ ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు తీసి వేసి, 5 సెంట్ల నారు మడికి 2 కిలోల యూరియా,4 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలి. అధిక వర్షాల వలన వరి నారు మడి దశలో ఉన్న స్వర్ణ,ఎమ్.టి.యు 7029 వంటి రకాలలో పొడతెగులు ఆశించే అవకాశం వుండి కాబట్టి దీని నివారణకు పొలం లో నిలబడి వున్న నీటిని తీసిన వెంటనే ప్రొపికోనజోల్ 1 మీ. లీ. లేదా హెక్సాకోనజోల్ 2 మీ. లీ. లీటరు నీటికి చొప్పున నారు మడి పై పిచికారి చేయాలి. నారుమడి దశలో లేదా నాటిన కొద్ది రోజుల తర్వాత గాలి తో కూడిన వర్షాలు పడుతున్నప్పుడు, వర్షాలు ఎడ తెరిపి లేకుండా ఎక్కువ రోజులు కురిసినప్పుడు, ఉష్ణోగ్రతలు 22 నుండి 26 డిగ్రీలు వుంటూ మొక్కల సాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు, నత్రజని ఎరువులు ఎక్కువగా వాడినప్పుడు, నీడ సోకే ప్రాంతాలలో “బాక్టీరియా ఎండుఆకు తెగులు”వ్యాధి తీవ్రతను పెంచుతాయి. యం. టి. యు. 1318, యం. టి. యు. 1121 రకాలలో ఎండుఆకు తెగులు వచ్చే అవకాశం వుంది. ఈ తెగులు సోకితే ఆకు చివర్ల నుండి క్రింద వరకు రెండు ప్రక్కల తడిసినట్లు వుండి, పసుపు రంగుకు మారి ఆకులు ఎండి, మొక్కలు చని పోతాయి. దీనినే “ క్రెశెక్ “ దశ ఎండుఆకు తెగులు అంటారు. ఈ తెగులు నారుమడి దశలోనూ, నాటిన తొలిదశలోనూ వస్తుంది. ఎండుఆకు తెగులు ఆశిస్తే, నత్రజని ఎరువులు తాత్కాలికంగా వేయటం నిలిపి వేయాలి. తెగులు సోకిన పొలంలో నుండి నీటిని మురుగు కాలవల ద్వారా బయటకు పంపాలి. కొత్త నీరు మొక్కలకు అందించాలి. ఈ తెగులు గమనించిన వెంటనే “ ప్లాంటామైసిన్ 1 గ్రా. తో పాటు కాపర్ హైడ్రా క్సైడ్ 2.0 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. నారుమడి లో కలుపు మొక్కలు లేకుండా నివారణ చేయాలి. విత్తిన 10%-%15 రోజుల తర్వాత, నారుమడి లో ఆశించే పురుగుల నివారణకు (కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడు) కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రాములు చొప్పున రెండింతల ఇసుకతో కలిపి చల్లుకొని, తేలిక పాటి తడి ఇవ్వడం ద్వారా పంటను కాపాడుకోవచ్చని ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ యం.నందకిషోర్ తెలిపారు.

## వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి

**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు

## ఏసీబీకి అధికారులకు చిక్కిన వీఆర్వో

**మ్యూ టెషన్ కి 20 వేలు డిమాండ్**

**ఏసిపి అధికారులను ఆశ్రయించిన బాధితుడు**

**లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన వీఆర్వో శ్రీమన్నారాయణ**



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన మేకల సోమేశ్వర సత్య శ్రీరామ్ తండ్రి సత్యనారాయణ తన తల్లి అయినా మేకల రాజేశ్వరి పట్టాదార్ పాస్ బుక్ టైటిల్ డీడ్ జారి చేయమని ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామం సచివాలయం త్రీ పరిధిలో వీఆర్వో గా పని చేస్తున్న శ్రీమన్నారాయణ పట్టాదార్ పాస్ పుస్తకం మ్యుటేషన్ చేసి ఇచ్చేందుకుగాను రైతులు ఫోన్పే ద్వారా లంచాలు సమర్పించారు అయినప్పటికీ సదర్ విఆర్ఓ కనికరించక పోవడంతో బాధితులు ఏసిపి అధికారులకు ఫిర్యాదు చేశారు డీఎస్పీ ఏసిపి అధికారి రాజమహేంద్రవరం వారి ఆదేశాల పై ఫిర్యాదుదారుడైన మేకల సోమేశ్వర సత్య శ్రీరామ్ తో 20వేల రూపాయలు ది 25 వ తారీఖు బుధవారం నాడు సాయంత్రం మూడు గంటల సమయంలో సామంత కుర్రు గ్రామంలోని స్వగృహం వద్ద వీఆర్వో శ్రీమన్నారాయణ ఫిర్యాదుదారుడు నుండి డిమాండ్ చేసిన లంచం 20 వేల రూపాయలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసిపి అధికారులు కి పట్టుపడ్డారు తీసుకున్న 20 వేల రూపాయలు తన కుడి చేతితో తీసుకుని తన ఎడమ వైపు ఉన్న చొక్కా జేబులో ఉంచుకున్నారు ఏసీబీ అధికారులకు పట్టుబడిన శ్రీమన్నారాయణ రెండు చేతులు చొక్కా జేబులో ఉన్న 20వేల రూపాయలు పెనాల్టీ స్ పరీక్ష పాజిటివ్ కావడంతో రిఫరెన్స్ క్రైమ్ నెంబర్ 4/6 ఆర్ సి టి ఆర్ జె వై 2025 ది 25 .6. 2025 యు బై ఎస్ 7 ఎ పిసి చట్టం 201 బి క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు ఈ దర్యాప్తు సాయంత్రం 9 గంటల వరకు జరుగుతుందని ఏసిపి అధికారులు వెల్లడించారు

## బాధితునికి సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**కోరుట్ల :** పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారంజిల్లా ఎస్పీ కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి,రికార్డ్ లను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు

# బ్లైండ్ హెూం భవనాన్నికాకినాడలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** అతి ముఖ్యమైన ప్రాంతంలో బ్లైండ్ హెూమ్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఏ అవసరం ఉన్న పది నిమిషాలలో ఇక్కడికి వచ్చి సహాయం చేసేందుకు అవకాశం ఉంటుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. బుధవారం కాకినాడ కర్ణం గారి జంక్షన్ సమీపంలో గల జిల్లా పరిషత్ సీఈవో గారి బంగ్లా ఆధునికరించిన భవనాన్ని బ్లైండ్ హెూమ్ కు కేటాయించి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ ఇంత మంచి ప్లేస్ లో బ్లైండ్ హెూమ్ కి ఈ భవనాన్ని కేటాయించిన జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ గారికి, జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ బిల్డింగును ఆధునిక రించడానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఐఏఎస్ అధికారి చల్ల భీమేశ్వరరావు గారికి వారి సతీమణి నిర్మలమ్మ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చల్ల భీమేశ్వరరావు గారు 1958 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి అని ఆయన ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఆయన సహృదయానికి నా ధన్యవాదాలు కలెక్టర్ అన్నారు. ఈ బ్లైండ్ హెూమ్ కు సి ఎస్ ఆర్ నిధులతో కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు మంచాలు, బెడ్లు, దిండ్లు, ట్రంకు బాక్సులను సమకూర్చడం జరిగిందని వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ భవనంలో ఐదు ఏసీలు అవసరం ఉందని వాటిని కూడా కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ భవనంలో 47 మంది ఉంటా రని వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ భవనాన్ని అంధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ భవనాన్ని ఆధునికరించడానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఐఏఎస్ అధికారి చల్లా భీమేశ్వరరావు మాట్లాడుతూ విజువల్ ఇంపెడ్ కు ఈ భవనాన్ని ఆధునికరించి ఇచ్చే అవకాశం రావడం చాలా అరుదు అని, ఇలాంటి అవకాశం నాకు ఇచ్చినందుకు కాకినాడ జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఇలాంటి హెూములకు సహాయం చేయడం అంటే నాకు నేను చేసుకున్నట్లేనని భావిస్తానని ఆయన అన్నారు. ఇది నాయొక్క మనశ్శాంతి కోసం ఏదైనా చేయాలని తపనతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన తెలిపారు . బ్లైండ్ హెూమ్ కు ఆర్థిక సహాయం చేసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంధులతో ఆయన మాట్లాడి వారి యొక్క కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని , మానవత్వం ఎక్కువ ఉన్న సి బి రావు గారికి ధన్యవాదాలు తెలిపారు . అందులకు ఇటువంటి భవనాన్ని ఆధునికరించి ఇచ్చిన అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్సీ అన్నారు. వీరికి ఏ అవసరం ఉన్న వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ అందులకు ఈ భవనం కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారు సంకల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాకినాడ నగరానికి మధ్యలో ఈ భవనం ఉందని అన్నిటికీ అనుకూలమైన ప్రాంతమని ఆయన తెలిపారు . రాబోయే రోజుల్లో ఈ భవనాన్ని ఇంకా అభివృద్ధి చేసి అందులో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సంస్థ సెక్రటరీ వై డి రామారావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో జి ఎస్ రాంగోపాల్ , కోరమండల్ ఫెర్టిలైజర్స్ సి ఎస్ ఆర్ సీనియర్ మేనేజర్ పి. వంశీకృష్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏ డి ఏ వై శ్రీనివాసులు, లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డి .రామ సుబ్రహ్మణ్యం , ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ పి రెడ్డి , పలువురు అధికారులు , అందులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ,కొత్త స్టేషన్ల ఏర్పాటు

## జిల్లా రెవెన్యూ అధికారి జే. వెంకట్రావు



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియలకు సహాయ, సహకారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా రెవెన్యూ అధికారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ప్రీ రివిజన్ కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ అంశాలపై వివరించి, ఈ కార్యక్రమాలను సజావుగా పూర్తి చేసేందుకు అందరి సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1000 నుండి 1200 మంది ఉన్న పోలింగ్ స్టేషన్లు 584, 1200 మంది పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను 282 ఉన్నాయని, వీటిలో సుమారు 400 స్టేషన్లను ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. అలాగే పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. ఈ మేరకు ప్రస్తుతం జిల్లాలోని 1640 పోలింగ్ కేంద్రాలను ఈ నెల 30 తేదీన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు సందర్శించి పరిశీలన చేస్తారని, ఈ లోపు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తాము గమనించిన అంశాలను, అవసరమని భావించే మార్పులు, చేర్పులను వారికి తెలియజేస్తే వాటిని కూడా పరిశీలన చేస్తారన్నారు. క్షేత్ర పరిశీలన అనంతరం జూలై 7వ తేదీన పోలింగ్ స్టేషన్ల పునర్ వ్యవస్థీకరణ పై టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తారని, జూలై 12 నుండి 17వ తేదీ లోపు కేంద్రాల సెక్షన్లు, పార్టులు, బౌండరీలు, లొకేషన్ల అంశాలను నిర్ధారిస్తారన్నారు. అనంతరం జూలై 20వ తేదీన జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రకటించి, రాజకీయ పార్టీలకు ప్రతిపాదనలను వివరించి, జూలై 30 వ తేదీ వరకూ సూచనలు, అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. తదుపరి ఆగష్టు 2వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎంఎల్ఏలు, ఎంపిలతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా ప్రతిపాదనలపై చర్చిస్తారని, అవసరమైన సూచనలు, మార్పులను ఆగష్టు 5వ తేదీనాటికి పూర్తి చేసి ఎన్నికల కమీషన్ ఆమోదం కొరకు ప్రతిపాదిత జాబితాలను పంపుతారని తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాలను తెలియజేయాలని డిఆర్ఓ కోరారు.

ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సిపి), ఎ.వి.వి.సత్యన్నారాయణ (జనసేన), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), ఎస్.అప్పారావు (బిఎస్పి), పి.కృష్ణ (ఐ ఎన్ సి), ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఎం.జగన్నాధం పాల్గొన్నారు

# పోలీసులు విశ్వాసం పెంచేలా విధులు నిర్వర్తించాలి



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో నెల వారి నేరాల సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ సమావేశంలో మహిళా, బాలికల మిస్సింగ్ కేసుల, ప్రాపర్టీ ఆఫెన్స్, పాత గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, ఫోక్సో కేసులు, రేప్ కేసులు,ఎన్డిపీఎస్, సైబర్ క్రైమ్ కేసులపై సమీక్ష చేపట్టారు. ప్రతి అధికారికి వారి పరిధిలోని కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మహిళలపై నేరాలు మరియు మిస్సింగ్ కేసులపై వేగవంతమైన స్పందన అవసరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఇటువంటి కేసుల్లో వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, బాధితులకు న్యాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాట్రిమోనియల్ సమస్యలు, కుటుంబ కలహాలు వంటి అంశాలను శాంతియుతంగా పరిష్కరించాలని, అవి శారీరక దాడి కేసులుకు దారితీయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.మహిళా పోలీస్ స్టేషన్ పనితీరు, వన్ స్టాప్ సెంటర్లు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాల ద్వారా పొందుతున్న ఫలితాలపై సమీక్ష జరిగింది.10 ఏళ్ల లోపు బాలికలు, 60 ఏళ్లు పైబడిన మహిళలపై జరుగుతున్న వేధింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.ఆస్తి దొంగతనం నేరాలపై నమోదైన కేసులు అధికంగా ఉన్న పోలీస్ స్టేషన్లను గుర్తించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పదే పదే నేరాలు చేసే నిందితులను బైండ్ ఓవర్లు చేయాలని, ఆర్గనైజ్డ్ క్రైమ్ చట్టాల కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నేర నివారణకు సీసీ కెమెరాల ఏర్పాట్లను పెంచాలని, నైట్ బీట్లు పెంచి టెక్నాలజీ ఆధారిత పరికరాలు వాడాలని సూచించారు.డ్రోన్ టెక్నాలజీని ఓపెన్ ఏరియాల నిఘా కోసం వినియోగించాలని,మొబైల్ ఫేస్ రీకగ్నిషన్ పరికరాలు, ఫింగర్ప్రింట్ స్కానర్లను నైట్ రౌండ్లలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.ట్రాఫిక్ భద్రత కోసం బ్లాక్ స్పాట్స్ గుర్తించి, పీక్ అవర్స్లో పోలీసు సిబ్బందిని నియమించాలి అని, నేషనల్ హైవేల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. స్పీడ్ గన్ల వాడకాన్ని పెంచాలని, హైవే డ్యూటీలో బాడీ వార్న్ కెమెరాలు ధరించాలని పేర్కొన్నారు.గంజాయి కేసుల్లో ముద్దాయిలను గుర్తించి, వారిపై మళ్లీ మళ్లీ నేరాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏలూరు ఐజిపి జీవిజి అశోక్ కుమార్ పాల్గొని, జిల్లా స్థాయిలో జరుగుతున్న చర్యలను సమీక్షించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.అన్ని పోలీస్ స్టేషన్లలో లైవ్ ఇష్యూ రిజిస్టర్ కొనసాగిస్తూ,దీనిని ప్రస్తుతం ఉన్న సమస్యలను నమోదు చేసి, వాటి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే, ప్రజలతో మరింత సానుకూలంగా మెలగాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గత నెలలో ఉత్తమ పనితీరును కనబరిచిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించడం జరిగింది.ఈ సమీక్షకు అదనపు ఎస్పీ పరిపాలన ఎంజెవి భాస్కరరావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరిరాజు డీసీఆర్బీ సిఐ పి.ఈశ్వరుడు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్స్, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ ప్రదాత, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పుట్టినరోజు వేడుకలు...

### తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు....




**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** స్మార్ట్ సిటీ నగర ఎమ్మెల్యే వనమాడివెంకటేశ్వరరావు (కొండబాబు) పుట్టినరోజు పురస్కరించుకొని నగరంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ పలు ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి వృద్ధులకు పండ్లు, వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రతి ప్రాంతంలో కార్యకర్తలు అభిమానులు సమక్షంలో భారీ స్థాయిలో కేకులు పంచుకొని ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి గదుల సాయిబాబు, 13 వ మాజీ కార్పొరేటర్ ఓమ్మి బాలాజీ, తుమ్మలి రమేష్ 13వ వార్డు ఇంచార్జ్ గాదే శివ, ఆరో డివిజన్ తెలుగుదేశం నాయకులు చిట్నీడి ధార ప్రసాద్ సరస్వతి ఆధ్వర్యంలో ,జి జి హెచ్, తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం, 9వ డివిజన్, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పుట్టినరోజు పురస్కరించుకొని అన్ని ప్రాంతాల్లో రెండు వేలమంది పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పలువురు నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ మన కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు దర్శినికుడు అని మూడుసార్లు ఎమ్మెల్యేగానికి కాకినాడ నగరాన్ని అభివృద్ధి చేసిన ప్రదాత అని కొనియాడారు. అలాగే ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ని రానున్న రోజుల్లో మంత్రిగా అవకాశం ఇస్తారని ఆకాంక్షిస్తున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక ఆయన ఒక గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి. ఆయన చేసే దానాలు కూడా ఎవరికి తెలవకుండా గుప్త దానాల ద్వారా ఎంతోమందిని ఆదుకుంటున్నారని అటువంటి వ్యక్తి మన కాకినాడ ప్రజలకు ఎమ్మెల్యేగా ఉండడం మన అదృష్టమని అటువంటి వ్యక్తి అడుగుజాడల్లో మేము అందరం నడుస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ రోజున మన ప్రియతమ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పుట్టినరోజే కాకుండా తెలుగుదేశం సీనియర్ కార్యకర్త ఆరో డివిజన్ తెలుగుదేశం నాయకులు చిట్నీడి దారా పుట్టినరోజు కూడా కావడం మన ధారా ఎంతో అదృష్టవంతుడని ఈ రెండు కార్యక్రమాలు ఈరోజున ఇక్కడ నిర్వహించామని పార్టీని నమ్ముకుని ఎంతో కష్టపడుతున్న చిట్నీడి దారా ని కూడా ఈ విధంగా మేము శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్, ఒమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, గంగరాజు, చింతలపూడి రవి, గాదె శివరామకృష్ణ,పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నం శెట్టి గోవిందు, పెద్ద, గంపల లక్ష్మణరావు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.


## రెవెన్యూ అంశములలో ప్రగతి చూపాలి.......

### కాకినాడ ఆర్డిఓ మల్లి బాబు



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మలి బాబు తహసిల్దార్లుతో ఆర్.డి.ఓ కార్యాలయములో వివిద రెవెన్యూ అంశములపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ముఖ్యముగా రెవెన్యూ సిబ్బంది. రెవెన్యూ కార్య కలాపాలపై నిర్ణీత గడువులో చర్య తీసుకోవాలని ముఖ్యముగా ఇండ్ల స్థలములకు సంబందించి సర్వే చేయాలని, సీనియర్ సిటిజన్ కేసులలో ఉత్తర్వులు అమలు జరిగేటట్లు చూడాలని, రీ-సర్వే కు సంబందించి నిర్ణీత గడువులో దరఖాస్తులపై చర్య తీసుకోవాలని, వ్యవసాయ పనుల నేపద్యం లో కౌలు రుణ అర్హత కార్డులు మంజూరు చేయాలని, వివిద ప్రభుత్వ శాఖలకు భూములకు సంబందించి ప్రతిపాదనలు పంపించాలని, సూర్య ఘర్ పథకమునకు సంబందించి భూములు గుర్తించాలని, అదేవిధముగా ఆర్.ఒ. ఆర్ కేసులు, నీటి తీరువా వసూళ్ళు, రేషన్ కార్డు దరఖాస్తులు, జాతీయ రహదారుల భూసేకరణ, అభ్యంతరములేని భూముల క్రమబద్ధీకరణ కు సంబందించి ప్రీ హెూల్డ్ గ్రామ స్థాయిలో మరియు మండల స్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రీ సర్వే లో వచ్చే దరఖాస్తుల పై చర్యలు తీసుకోవాలని అదేవిధముగా ఇనాం ఎస్టేట్ ఎబోలిషన్ యాక్ట్ పి.ఒ.టి. రికార్డ్ ఆఫ్ రైట్ భూ ఆక్రమణ కేసులలో మరియు వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ తదితర అంశములలో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్ణీత గడువులో చర్య తీసుకోవాలని ఆదేశించియున్నారు. ఈ సమావేశము నందు పరిపాలనాధికారి, డి.బి.ఏ.చైనులు, వి.జితేంద్ర, ఎస్. ఎల్. ఎన్. కుమారి, పి.త్రినాధరావు, కె.చిన్నరావు, జి.ఆర్. ఠాగూర్, కె. సత్యనారాయణ, కె.చంద్రశేఖర రెడ్డి, కృష్ణ, దుర్గాప్రసాద్ తదితర తహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు

## బీఈడీ రికార్డుల మూల్యంకణాన్ని పరిశీలించిన వీసీ ప్రసన్న శ్రీ...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రికార్డుల మూల్యాంకనాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పరిశీలించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని 40 అనుబంధ విద్యా కళాశాలల మూడవ సెమిస్టర్ కు చెందిన రికార్డుల మూల్యాంకనం ప్రక్రియను యూనివర్సిటీ సెమినార్ హాలో ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఈడీ అధ్యాపకులు ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ సమాజానికి గురువుల అందించే బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉంటుందని, గురుతర బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని విభాగాల కంటే ఎడ్యుకేషన్ విభాగానికి ఎంతో ప్రత్యేకత ప్రాధాన్యత ఉందని తెలియజేశారు. గురువులకు ఉండవలసిన మంచి లక్షణాలను తరగతి గదిలో బోధించాలని ఉత్తమ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉందన్నారు. అలాగే మూల్యాంకనానికి సంబంధించిన పలు సూచనలు సలహాలను అందించారు. విశ్వవిద్యాలయం నుండి వచ్చే ప్రతి సూచనను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డా. కె సుబ్బారావు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం 26 జూన్ 2025
www.viswamvoice.com





# రాజమహేంద్రి మహిళా కళాశాలలో శక్తి యాప్‌పై పోలీసులు అవగాహన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర గల రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే.వి.వి. సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు చేత వారి ఫోన్ లో శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ఏ విధంగా శక్తి యాప్ ని ఉపయోగించాలి అన్నది వారికి సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు, విద్యార్థులు ఈ దిశ యాప్ ని ప్రతి ఒక్కరు వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని వారికి ఏ విధమైన కష్టం వచ్చినా వెంటనే ఆ యాప్ ద్వారా పోలీస్ వారికి సమాచారం ఇచ్చినచో వెంటనే వారు వచ్చి వారికి కావలసిన రక్షణ ఏర్పాట్లు తక్షణం చేస్తారని అన్నారు. మహిళల యొక్క రక్షణ కోసం చట్టాలు చాలా కఠినంగా




ప్రభుత్వం వారు చేశారని ఆ చట్టాలను విద్యార్థులకు విపులంగా వివరించి వాటిని మహిళలు ఉపయోగించుకొని వారికి వచ్చిన కష్టాలను తొలగించుకోవాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అమీనా బేగం మాట్లాడుతూ ఎప్పుడూ మహిళలు విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని ఈ కొత్తగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో ఎవరైనా ఒంటరిగా మహిళ ఎక్కడికైనా వెళ్లేటప్పుడు సమాచారం ఇస్తే వారి ప్రయాణం అనుకూలంగా లేకపోతే వారికి రాత్రిపూట వసతి కూడా అందిస్తామని చెప్పారు. కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ విద్యార్థులు వాళ్ళ సొంత మొబైల్స్ లో పనికిరాని యాప్స్ ని డౌన్లోడ్ చేసుకోకుండా పనికి వచ్చే యాప్స్ ని డౌన్లోడ్ చేసుకొని వారి స్వీయ భద్రతను వారే చూసుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థుల యొక్క పర్సనల్ ఇన్ఫర్మేషన్ ని గోప్యంగా ఉంచుకోవాలని ఎవరికీ షేర్ చేయకూడదని అలా చేసినచో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానిని గమనించు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ డివి వెంకట్రావు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉమెన్ కానిస్టేబుల్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమర జవాన్ పెబ్బిలి 40వ జయంతి వేడుకలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోటికేశవరం గ్రామంలో సర్పంచ్ ముడే సిందిదివ్య కామేష్, ఉప సర్పంచ్ కొమనాపల్లి గంగరాజు ఆధ్వర్యంలో అమర జవాన్ పెబ్బిలి శ్రీనివాసరావు 40వ జయంతి వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అమర జవాన్ శ్రీనివాసరావు 40వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును స్మరించుకుంటూ, విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడపా సుధీర్ కుమార్,మాజీ సర్పంచ్ గుడాల పెద్ద చిన్నయ్య, వెలిచేటి జగ్గారావు, నూలు అర్జునరావు, కూరపాటి రవికుమార్, కూరపాటి వెంకటేశ్వరరావు, కుటుంబసభ్యులు పెబ్బిలి కన్నయ్య, పెబ్బిలి వరలక్ష్మి ,శ్రీ లోకేశ్వరి, బిందు మాధవి, కొమ్మనాపల్లి అమ్మాజీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామాలయానికి శ్రీవాణి ట్రస్ట్ 4.66 లక్షల రూపాయలు బత్తుల.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండలో సాంబశివరావు (బిసి) కాలనీ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 4.66 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరంలో బత్తుల కోరుకొండ శ్రీకోదండ రామాలయం ఆలయ కమిటీసభ్యులకు శ్రీ వాణి ట్రస్ట్ 4.66 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ, శ్రీకోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ముఖద్వార అభివృద్ధి పనులు పరిశీలన చేసినఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** త్వరితగతిన ఆర్ట్స్ కళాశాల ముఖద్వార అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన రుడా అధికారులు, పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. కళాశాల లో ఇంటర్నల్ రోడ్లు డ్రైనేజీల అభివృద్ధికి చేయాలని కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి చరిత్ర ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్న ఆర్ట్స్ కళాశాల ముఖద్వార పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వచ్చే నెల మూడో వారంలో మంత్రి నారా లోకేష్ రాజమండ్రి వచ్చే అవకాశం ఉందని, ఆయన చేతుల మీదుగా ముఖద్వార ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. కళాశాల ఆవరణలో ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కళాశాల ఆవరణలోని మైదానంలో వర్షపు నీరు నిలిచిపోకుండా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని రుడా అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో సంవిధాన్ హత్యా దినోత్సవం...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంవిధాన్ హత్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వం భారత ప్రజాస్వామ్యాన్ని హీనంగా మార్చిన తీరును విద్యార్థులకు వివరిస్తూ, ఆ దశలో జరిగిన రాజ్యాంగ ఉల్లంఘనలను గుర్తు చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్, అధ్యాపకులు డా నెహ్రూ నాయక్, డా కేవస్సార్, ఎన్ కిరణ్, లంక సురేష్, రాజేష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనది

– డాక్టర్ టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి



**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం స్థానిక కొవ్వూరు పట్టణంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎండి పసి ఆధ్వర్యంలో కొవ్వూరు టౌన్ అధ్యక్షుడు బచ్చు బుజ్జిబాబు పర్యవేక్షణలో ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమ కార్యక్రమాన్ని స్థానిక విజయవీహార్ సెంటర్లో గల దివంగత నేత రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టికె విశ్వేశ్వర రెడ్డి, మాజీ డీసీసీఅధ్యక్షులు ఎండి రఫీ పాల్గొని ఈ సందర్భంగా మీరు ఇరువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నదని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఈ రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వారి నిర్ణయాలు ఉంటున్నాయని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ పుల్లారావు, కొవ్వూరు మండల అధ్యక్షుడు సుంకర కృష్ణరావు,కాపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, చాగల్లు మండల అధ్యక్షుడు మట్టా సుబ్బారావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు కొడమంచిలి చంద్రశేఖర్, నిడదవోలు పట్టణ నగర అధ్యక్షులు మేడవరపు భద్రం దొర, కొవ్వూరు పట్టణ ఉపాధ్యక్షులు కానూరు సత్తిబాబు,కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలేయ బాధితుడికి 50 వేలు విరాళం అందించిన వంటిపల్లి



**కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన అమలాపురపు వీరభద్రం గత కొన్నాళ్లుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. లివర్ మార్పిడి చికిత్స నిమిత్తం రూ.35లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేశారు. వీరభద్రం వైద్యఖర్చుల నిమిత్తం ఆలమూరు,ప్రముఖ పారిశ్రామికవేత్త,దానశీలి వంటిపల్లి పాపారావు రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. వీరభద్రం త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాపారావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమలాపురపు నితీష్, మల్లవరపు మల్లేశ్వరరావు, పసలపూడి మెహర్ బాబా, మండ ఫణీంద్ర,శ్రీను, పాండ్రకుల నాగసురేష్, అమరనాథ్, సత్యనారాయణ, గణేష్, శివాజీ, పసలపూడి వీరన్న, సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్,బ్రహ్మాజీరావు, మల్లవరపు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ర్యాలీ రాఘవ పాల్గొన్నారు.

## టి డి పి పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మచిలీపట్నం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కార్మిక ఫ్యాక్టరీల బాయిలర్ల, వైద్య భీమా సేవలు శాఖ మంత్రి కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్. మంత్రి కొల్లు రవీంద్ర , తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ.

# మాధవరాయుడుపాలెం స్థల విషయంలో చంటి అన్యాయం

**చంటి ఊళ్ళో చాలా దారుణాలు ఉన్నాయి.. బయటపెట్టిన గీతాకృష్ణ**
**మా స్థలంలో అనుమతి లేకుండా శంకుస్థాపన చేయడం దారుణం**
**నా బంధువే ..మోనార్క్ లాగ ప్రవర్తించాడు**
**ఇప్పటికే కలెక్టర్, ఆర్డీవో ల దృష్టికి తీసుకెళ్లా : ఫైర్ బ్రాండ్ గీతాకృష్ణ**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కడియం మండలం మాధవరాయుడు పాలెంలో మా తాతల నుంచి వచ్చిన స్థలంలో మా అనుమతి లేకుండా, కనీసం మా దృష్టికి తీసుకురాకుండా సచివాలయమో, కమ్యూనిటీ హాలుకోసమో శంకుస్థాపన చేయించడం దారుణమని ప్రముఖ సినీ దర్శకుడు, ఫైర్ బ్రాండ్ యూట్యూబర్ అన్నందేవుల గీతాకృష్ణ వాపోయారు. సర్పంచ్ అన్నందేవుల చంటి మా కజిన్ అయినప్పటికీ ఈవిధంగా అన్యాయం చేసారని ఆయన ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం కొంత స్థలాన్ని పంచాయితీకి ఇవ్వాలని మా పెద్దలు నిర్ణయించడంతో, సదరు స్థలాన్ని అలాగే ఉంచామని, అయితే అది రిజస్టర్ చేయకుండానే వాళ్ళ ఇష్టారాజ్యంగా ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించి కొబ్బరికాయ కొట్టించడం దారుణమని గీతాకృష్ణ అన్నారు. కొబ్బరికాయ కొట్టిన తర్వాత ఊళ్ళో వాళ్ళు విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్, ఆర్డీవోలకు పిర్యాదు చేసానని ఆయన తెలిపారు. గత కలెక్టర్ కి కూడా సదరు సర్పంచి తీరుపై పిర్యాదు చేసానని ఆయన చెప్పారు. సర్పంచి చంటి ఊళ్ళో చాలా దారుణాలు చేస్తూన్నాడని, నర్సరీ వ్యవసాయాన్ని ఇబ్బందులపాలు చేస్తూ మోనార్క్ లా ఉంటున్నాడని, ఎదురుతిరిగిన వాళ్ళను చెడ్డవాళ్లుగా చిత్రిస్తున్నాడని గీతాకృష్ణ అన్నారు. ఎన్నో వీడియోలు చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన తాను ఇతడి వ్యవహారంపై కూడా మా ఊరు చీడ పురుగు చంటి పేరుతొ ఓ వీడియో చేసానని ఆయన చెప్పారు. ఆ వీడియోను షేర్ చేసారు. ఇప్పటికైనా చంటి ఆగడాలను అడ్డుకట్టవేయాలని ఆయన కోరారు.

# 27న ఇస్కాన్ మందిర ఆధ్వర్యంలో శ్రీజగన్నాథ రథయాత్ర

**ఇస్కాన్ మందిర నిర్వాహకులు రవీంద్ర చైతన్య దాస్, శివానందనిమాయి దాస్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ శాంతిని కోరుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూ ఈనెల 27 న రాజమండ్రి నగరంలో శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ మందిర నిర్వాహకులు రవీంద్ర చైతన్య దాస్, శివానందనిమాయిదాస్ తెలిపారు. రాజమండ్రి ఇస్కాన్ మందిరంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ సనాతనధర్మం లోహిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాచీనమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలలో శ్రీజగన్నాథ రథయాత్ర ఒకటని,ఇది ఒకఆధ్యాత్మిక, సాంస్కృతిక, సమాజాన్ని ఏకీకృతం చేసే పవిత్ర పర్వదినమని అన్నారు ప్రతి సంవత్సరం ఒడిశాలోని పూరీ పట్టణంలో ఘనంగా నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ రథ యాత్రలో శ్రీజగన్నాథుడు, సుభద్రాదేవి, బలభద్రుడు వేర్వేరు రథాలలో ఊరేగింపుగా తీసుకు వెళతారని పేర్కొన్నారు. రథయాత్రలో స్వామిని చూసిన వారికి పునర్జన్మ ఉండదని భక్తుల నమ్మకమని వారు అన్నారు. ఇస్కాన్ సంస్థ ద్వారా జగన్నాథ రథ యాత్రలు అత్యంత వైభవంగా జరుగుతాయని, దీనిలో భాగంగా శ్రీజగన్నాథ రథయాత్ర కార్యక్రమం రాజమండ్రి నగరంలో ఇస్కాన్ మందిర అధ్యక్షుడు సత్యగోపీనాథ్ ప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వారు వివరించారు. ఆరోజు మధ్యాహ్నం 3:00 గంటలకు ఎ.వి.అప్పారావు రోడ్డు రామాలయం సెంటర్ నుండి ప్రారంభమై దానవాయిపేట, జాంపేట, దేవీచౌక్, మెయిన్ రోడ్, కోటిపల్లి బస్టాండ్ మహాకాళేశ్వరం మందిరం మీదుగా ఇస్కాన్ మందిరానికి రథయాత్ర చేరుతుందని రవీంద్ర చైతన్య దాస్ చెప్పారు. అనంతరం ఇస్కాన్ మదిరం వెనుక గౌతమి ఘాట్లో రాత్రి”7 గంటలకు శ్రీజగన్నాథ లీలలపై ప్రవచనం, శ్రీజగన్నాథ



స్వామికి 56 రకాల నైవేద్యాలతో చప్పన్ భోగ సేవ, మహాహారతి, అనంతరం అందరికీ భోజన ప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు. భక్తుల భజన బృందాలు, కోలాటాలు, నృత్యబృందాలు, డప్పు వాయిద్యాలు. మేళతాళాలు, వివిధ వేషధారులు, ఇతర సాంస్కృతిక బృందాలు ఈ రథయాత్రలో ప్రత్యేక ఆకర్షణ అని పేర్కొన్నారు. ఇస్కాన్ స్వామీజీలు, రాజమండ్రి నగర రాజకీయ, ఇతర ప్రముఖులు ఈ రథయాత్రలో పాల్గొంటారని ఆయన చెప్పారు. భక్తులు తమ స్వహస్తాలతో భగవంతుని రథంలాగి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. 2004 నుంచి రాజమండ్రికి రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో శ్యామాంగ శ్రీనివాసదాస్, హేమనిమాయిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ కార్యక్రమం నిర్వహణపై ఉత్తమ జిల్లా అవార్డు ఆలమూరు ఎంపీడీవో

**ఆలమూరు జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్.** యోగ కార్యక్రమాలు నిర్వహణలో ఆలమూరు ఎంపీడీవో ఏ రాజుకు ఉత్తమ జిల్లా అవార్డు లభించింది. ఈ అవార్డును అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ చేతులమీదుగా అందజేశారు. యోగ డే కార్యక్రమాల్లో భాగంగా గత నెల రోజులుగా ప్రభుత్వం యోగానిర్వాహనపై చేసిన సూచనలు సలహాలను తూచా తప్పకుండా అమలు చేయడంలో ఆలమూరు మండలం ముందంజలో ఉండడంతో ఈ కార్యక్రమాలు నిర్వహణ బాధ్యత వహించిన ఎంపీడీవో రాజును అభినందించి బెస్ట్ సర్వీస్ అవార్డును అందజేశారు. యోగా నిర్వహణలో బెస్ట్ అవార్డు స్వీకరించిన ఎంపీడీవో రాజును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు




శ్రీనివాస్,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావుతో పాటు కూటమి నాయకులు పలువురు అధికారులు అభినందించారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

గురువారం 26 జూన్ 2025
www.viswamvoice.com





## జననేత కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు.

**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్.** రాష్ట్ర భీమ్ ఆర్మీ ప్రధాన కార్యదర్శి పిల్లి శివకుమార్ మరియు వాళ్ల అనుచరులు మంచివాడు అందరివాడు జన హృదయ నేత అయిన కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గవర్నర్‌ను కలిసిన యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్



**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాదన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి గవర్నర్ కైలాష్ నాథ్ యానాం నియోజకవర్గానికి మునిసిపల్ కమిషనర్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు యానం అభివృద్ధికి సహకరించాలని గొల్లపల్లి కోరారు.

## ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం జరిపించాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత నివాస గ్రామాల పరిధిలో ప్రతినెలా క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం జరిపించాలని కెవిపిఎస్ నాయకులు తాళ్ళరేవు తహసిల్దార్ పి త్రినాధరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిష్కరించడంతోపాటు వాటి పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో పౌర హక్కుల దినోత్సవ రోజును జరిపించే వారిని గత కొద్ది కాలంగా ఈ సమావేశాలు నిర్వహించడం లేదని అన్నారు. ప్రతి నెల 30 తేదీన సమావేశాలు నిర్వహించి రెవెన్యూ పోలీస్ అధికారులు కుల వివక్ష అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. దీనిపై ఎమ్మార్వో స్పందిస్తూ ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు యధావిధిగా వర్షం కురుస్తూనే ఉంది. మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు నారు మడులు సిద్ధం చేసుకునే సమయంలో అకస్మాత్తుగా వచ్చే వర్షాలు వల్ల రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల్లో అల్పపీడన ప్రభావంతో వర్షం వల్ల ఆందోళన నెలకొంది. బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఎక్కడి ప్రజలు అక్కడే జనజీవనం స్తంభించింది. రోజువారి కార్యకలాపాలకు బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షం వల్ల చాలా మట్టుకు ప్రజల గృహాలకే పరిమితయ్యారు.

## తాళ్ళరేవు సిహెచ్సిలో 115వ బుధవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందజేత




**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తాళ్ళరేవు నందు గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించారు. తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం గర్భిణీ స్త్రీలకు లయన్స్ క్లబ్ ద్వారా దాతల సహకారంతో పౌష్టికాహారం అందజేస్తున్నామని ఇప్పటికి 115 బుధవారాలు పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు అందించినట్లు తెలిపారు. బుధవారం సుమారుగా 50 మంది గర్భిణీ స్త్రీలకు ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డైరెక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు, తాళ్లరేవు లయన్స్ క్లబ్ సభ్యులు దాతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు.



**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్.** జగన్నాధపురం 24 వ వార్డు నరసింహా రోడ్ కుంతీదేవి పేట లో ఉన్న రాష్ట్ర భీమ్ ఆర్మీ ప్రధాన కార్యదర్శి పిల్లి శివకుమార్ మరియు వాళ్ల అనుచరులు జననాయకుడు, డైనమిక్ లీడర్ అయిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు గిఫ్ట్ మరియు స్వీట్స్ పంచిపెట్టారు.

# ఐఐఐటిలో సీట్లు సాధించిన భూపతిపాలెం గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు

### ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 25: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపతి పాలెం గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు జగ్గంపేట మండలంమల్లిసాల గ్రామానికి చెందిన పి.తేజశ్రీ నాగుకి ఒంగోలు త్రిబుల్ ఐటీ క్యాంపస్ , గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం బాల రాజేష్ కి ఒంగోలు త్రిబుల్ ఐటీ క్యాంపస్, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన పి మనోహర్ శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ క్యాంపస్ సీట్లు సాధించారు. వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా భూపతిపాలెం స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు గెలుచుకోవడం జరిగిందని వీరందరికీ 20 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ఈ విద్యా సంవత్సరంలో అనేకసార్లు భూపతిపాలెం స్కూల్ కి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు, వసతి వారి యొక్క చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) రేఖ బుల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన కాకినాడ జిల్లా జగ్గంపేట ఎస్సై టి.రఘునాధ రావును కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ అభినందిస్తూ ప్రశంస పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా అక్రమంగా గంజాయి రవాణా అడ్డుకట్ట వేసేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ చేపట్టిన చర్యల్లో భాగంగా గంజాయి రవాణా పై ఇటీవల జగ్గంపేట సర్కిల్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో, గంజాయి రవణ ముద్దాయిలను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేసే కేసులలో జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ అనంతరం ఎస్సై అభినందిస్తూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రఘునాథరావుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు .

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన కాకినాడ జిల్లా జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ కు, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ కు, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు,గండేపల్లి ఎస్సై యు వి శివ నాగబాబు కు, మరియు సిబ్బందికి కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా అక్రమంగా గంజాయి రవాణా అడ్డుకట్ట వేసేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ చేపట్టిన చర్యల్లో భాగంగా గంజాయి రవాణాపై ఇటీవల జగ్గంపేట సర్కిల్ పరిధిలో సిఐ తన సిబ్బందితో నిర్వహించిన దాడుల్లో, గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముద్దాయిలను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరిచి అనంతరం జైలుకు పంపించే విషయాలలో జగ్గంపేట సీఐ వై ఆర్ కె ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ అనంతరం సి ఐ ను అభినందిస్తూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ కు, వై ఆర్ కె ను సర్కిల్ ఎస్సైలు, సిబ్బందికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు .

## రేషన్ షాపుల్లో వికలాంగులకు, వృద్ధులకు డోర్ డెలివరీ ప్రారంభించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా....



**కాకినాడ కలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లాలోని చౌక దుకాణాల డీలర్లు, పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దారులు, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, మరియు జిల్లాలో గల పౌర సరఫరా శాఖ అధికారులందరితో సమావేశం నిర్వహించినారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, బెడ్ రీడన్ కార్డుదారులందరికీ 26-06-2025 తేదీ నుండే డోర్ డెలివరీ ప్రారంభించవలసినదిగా ఆదేశించారు. ప్రతి ఒక్క చౌక దుకాణ డీలరు వారి కి సంబంధించిన కార్డుదారులకు డోర్ డెలివరీ చేసినట్లయితే వారికి ముందుగానే సౌకర్యం గా ఉంటుందని తెలిపారు. డోర్ డెలివరీ కోసం ప్రత్యేకంగా సచివాలయం నుండి ఒక అధికారిని, గ్రామ రెవిన్యూ అధికారిని సక్రమంగా అమలు అయ్యే విధంగా ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కే వై సి పెండింగ్ ఉన్న కార్డుదారుల కుటుంబ సభ్యులందరూ త్వరితగతిన ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని ప్రతి ఒక్క డీలరు వారి యొక్క ఈపాస్ నందు సదరు కార్డుదారుల కుటుంబ సభ్యుల ఈకేవైసీ పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. పౌరసరఫరా డిప్యూటీ తాసిల్దారులకు రేషన్ కార్డుల దరఖాస్తులను రెండు మూడు రోజులలో పెండింగ్ లేకుండా పూర్తి చేయవలెనని మరియు తాసిల్దార్ లాగిన్ లో ఉన్న అన్ని రేషన్ కార్డుల యొక్క డిజిటల్ సిగ్నేచర్ ఎప్పటికప్పుడు పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకొని రాహుల్ మీనా ఆదేశించారు. ఆర్. సత్యనారాయణ రాజు జిల్లా పౌర సరఫరా అధికారి, కాకినాడ మాట్లాడుతూ డీలర్లు అందరూ లిఫ్టింగ్ పూర్తి చేసుకోవాలని, సరైన తూకం తో మాత్రమే సరుకులను తీసుకొని, రసీదు పొందవలెనని కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయవలెనని తెలిపారు.

# ఇంటి పన్నుల ఆన్‌లైన్‌కు స్వర్ణ పంచాయతీ విధానం అమలు

### స్వర్ణ పంచాయతీలో ఇండ్ల నమోదు తప్పనిసరి

### శరవేగంగా జరుగుతోన్న ఆన్ లైన్ ప్రక్రియ




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామ పంచాయతీలకు ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సంఘాల నిధులు కాకుండా ఇళ్ల పన్నులే ప్రధాన ఆదాయ వనరు. వీటిని సాధారణ నిధులు అని కూడా అంటారు. గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పన్నుల వసూళ్ళ, ఇతర ఆదాయాలకు సంబంధించి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. “స్వర్ణ పంచాయతీ” పేరుతో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతీ ఇంటి వివరాలనూ ఈ స్వర్ణ పంచాయతీ పథకం అంతర్జాలం (వెబ్ పోర్టల్) ల్లో నమోదు చేస్తున్నారు. ‘స్వర్ణ పంచాయతీ’ పేరుతో కొత్తగా వెబ్‌సైట్‌ను రూపొందించి సంబంధిత పంచాయతీకి ఆన్‌లైన్‌లో పన్నుల చెల్లింపునకు శ్రీకారం చుట్టింది. పంచాయతీకి సంబంధించి అన్ని చెల్లింపులు ఆన్‌లైన్‌లో నిర్వహించేలా డిజిటలైజేషన్ చేస్తున్నది. పంట భూములు ఏవిధంగా ఆన్ లైన్ అవుతున్నాయో ఆ విధంగానే పంచాయతీల్లో కూడా ఇళ్ళ వివరాలను కూడా ఆన్ లైన్ చేసే విధానం పక్కాగా అమలు చేయాలని తలుస్తున్నది. దీంతో పంచాయతీల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగ నున్నది. గ్రామాల్లో ఇంటి పన్నులు, కుళాయి, దుకాణాల ఫీజులు, సంతల ఆశీలు, చెరువులు లీజు, సెల్ టవర్ల ఫీజు, పరిశ్రమల నుంచి ఆస్తి పన్ను వంటివి వస్తుంటాయి. పంచాయతీ సిబ్బంది ఇంత వరకు వీటిని నగదు రూపంలో నేరుగా ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం సిబ్బంది నేరుగా యజమాని ఇంటికి వెళ్లి పన్ను వసూలు చేసి రసీదు ఇస్తున్నారు. ఇలా వసూలు చేసిన నగదును అదే రోజు బ్యాంకులో జమ చేయాల్సి ఉన్నా ఎక్కడా చేయడం లేదు. ఈ వసూలు ప్రక్రియ పంచాయతీ సిబ్బందికి అవకాశంగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని వసూలైన పన్నుల ఆదాయాన్ని కొద్ది రోజులపాటు తమ వద్దే ఉంచుకుని పంచాయతీల్లోని ఇతరత్రా అవసరాలకు, అప్పుడప్పుడూ ఉద్యోగుల సొంతానికీ వినియోగిస్తున్నారు. కొంత మంది సిబ్బంది అవినీతికి పాల్పడడం, పంచాయతీ నిధులను స్వాహా చేసేస్తున్నారు. దీంతో పంచాయతీ పరిధిలో ఎంత పన్ను వసూలు కావాలి? ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఎంత పన్ను వసూలైంది? బకాయిలు ఎంత? అన్న సమాచారం వుండేది కాదు. ఈ తరహా అక్రమాలు ఆలస్యంగా వెలుగుచూడడం, సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. ఇళ్ల పన్నుల స్వాహాకు పంచాయితీలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పేరుతో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఆదాయ వనరుల్లో అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించేందుకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఇందుగాను ‘స్వర్ణ గ్రామ పంచాయతీ’ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. పంచాయతీల ఆదాయ, వ్యయాలకు సంబంధించిన లావాదేవీలను ‘స్వర్ణ పంచాయతీ’ పేరిట ఆన్‌లైన్ ద్వారా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఏ రోజుకారోజు పంచాయతీకి ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చు అయ్యింది అన్నది తెలుస్తుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు నివాస గృహాలకు సంబంధించిన పన్నుల సమాచారాన్ని ఆయా కార్యదర్శులు సచివాలయాల సిబ్బంది సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. ఇల్లు,దుకాణం, సంస్థ, పరిశ్రమ విస్తీర్ణం, హద్దులు, యాజమాని వివరాలు, ఏడాదికి ఎంత పన్ను చెల్లిస్తున్నారు వంటి వివరాలను స్వర్ణ పంచాయతీ’ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. ఈ ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేసి డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి గ్రామ పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. పన్నుల చెల్లింపుతోపాటు పంచాయతీ ద్వారా జారీ అయ్యే వివిధ రకాల ధ్రువపత్రాలు, భవన నిర్మాణ అనుమతులు కూడా పొందవచ్చు. స్వర్ణ పంచాయతీ ఇంటి పన్నుల ఆన్ లైన్ వల్ల అక్రమ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు. ప్రస్తుతం ఇంటి పన్ను రశీదు ఆధారంగా ఇంటి రిజిస్ట్రేషన్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేస్తున్నారు. కొందరు తప్పుడు ఇంటి పన్ను రశీదులతో రిజిస్ట్రేషన్ చేయించు కోవడం వల్ల చాలా సమస్యలు తలెత్తు తున్నాయి. స్వర్ణ పంచాయతీ” విధానం పూర్తి అయితే గనుక తప్పుడు ఇంటి పన్ను రశీదులతో ఇకపై ఇళ్ళను ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వీలుకాదు. ఖచ్చితంగా ఆ ఇల్లు స్వర్ణ పంచాయతీ ఆన్ లైన్లో నమోదై ఉండాలి. అప్పుడే ఆ ఇండ్ల రిజిస్ట్రేషన్లకు వీలు అవుతుంది.



# ఖాతాదారులకు మెరుగైన సేవలో కాకినాడ టౌన్ బ్యాంక్

**ఈ ఏడాది మార్చి 31కి 15.64 కోట్ల నికర లాభం....**

**2వేల కోట్ల డిపాజిట్లు సేకరణ లక్ష్యం.....**

**బ్యాంక్ చైర్మన్ రవీంద్ర వెల్లడి....**




**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలను ది కాకినాడ కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.64 కోట్ల రూపాయలు నికర లాభం ఆర్జించిందని టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో 46 బ్రాంచీలలో 1860 కోట్ల టర్నోవర్తో రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. బుధవారం టౌన్ బ్యాంక్ విలేకరులతో సమావేశం కాకినాడలోని జయా రెసిడెన్సి హోటల్లో జరిగింది. బ్యాంక్ 46వ వార్షిక ఆదాయం వివరాలకు సంబంధించి రవీంద్ర విలేకరులకు వెల్లడించారు. ఈ ఏడాది మార్చి 31కి 1110.40 కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. మార్చి 31 నాటికి 54 వేల 243 మంది సభ్యుల 29.37 కోట్లు వాటా ధనం కలిగి ఉందని అలాగే బ్యాంకుకు 184.56 కోట్లు సొంత నిధులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది సభ్యులకు 12 శాతం డివిడెంట్ ఇచ్చేందుకు పాలకవర్గం ఆమోదించిందని చెప్పారు. బ్యాంకు గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఏ గ్రేడ్ సాధించి ముందంజలో ఉందన్నారు. బ్యాంకు డిపాజిట్లు 1000 కోట్లు దాటడంతో రిజర్వ్ బ్యాంక్ టౌన్ బ్యాంకును టైర్ త్రీ స్థాయి బ్యాంకుగా గుర్తించిందని ఇది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ తర్వాత స్థానంలో ఉందన్నారు. రెండువేల కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యంగా బ్యాంకు పాలకవర్గం ముందుకు సాగుతోందని రవీంద్ర వెల్లడించారు. ఖాతాదారులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా బ్యాంకు పురోగతిపై ఆయన వివరించారు. టౌన్ బ్యాంకులో ఫోన్ పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం బ్యాంకు ఎనిమిది ఏటీఎంలు, ఒక క్యాష్ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయగా ఆరు సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. నిర్వహణలో లేని ఖాతాల సొమ్మును గత ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 2.54 కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంకు ఖాతాకు పంపించినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఖాతాదారులు తమ ఖాతా సొమ్మును వాపస్ చేయమని కోరితే వారి గుర్తింపును పరిశీలించి నిర్ణీత దరఖాస్తు ఆధారంగా ముందస్తుగా బ్యాంకు చెల్లింపులు చేసి ఆ మొత్తానికి తగిన ఆధారాలతో రిజర్వ్ బ్యాంక్ నుండి క్లైమ్ చేసుకుంటామని తెలిపారు. నిర్వహణలో లేని ఖాతాలను పునరుద్ధరించేందుకు తగిన ఆధారాలను తీసుకుంటామని చెప్పారు. బ్యాంకు నుండి ఏడాదికి పౌరులకు 50 వేలు, సీనియర్ సిటిజనులలో లక్ష రూపాయలు వడ్డీ తీసుకునే వారికి పన్ను మినహాయించాలని ఉన్నా వీరు 15జి లేదా 15హెచ్ ఫారాలను అందించి పొందాలన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో ఈ మినహాయింపు పొందేందుకు వ్యక్తులు ఫోన్ నెంబర్లతో పాటు ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరని నిబంధనను విధించిందని అందువల్ల ఫోన్ నెంబర్, ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు చేసుకోవాలని సూచించారు. పది, ఇంటర్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారికి ప్రోత్సహించే నిమిత్తం వారికి బ్యాంకు ద్వారా నగదును అందించామని, అలాగే గతంలో కోవిడ్, గతేడాది విజయవాడ ముంపునకు గురైనప్పుడు ఆర్థిక సహాయం అందించినట్లు రవీంద్ర చెప్పారు. 15 లక్షల వరకు బంగారు ఆభరణాల పైన అలాగే వ్యక్తిగతంగా రెండు కోట్లు, గ్రూపుగా మూడు కోట్ల రూపాయల రుణాలను నిబంధనలకు లోబడి ఇస్తామని రవీంద్ర చెప్పారు. కాకినాడ రామారావు పేటలోని ప్రధాన కార్యాలయంలో రెండో ఫ్లోర్ నిర్మాణం జరిగిందని అక్కడ ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా పెద్దాపురం, పిఠాపురం, అనకాపల్లిలలో టౌన్ బ్యాంక్ బ్రాంచ్లు చేయనున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు సుమారు 45 ఏళ్ల నుండి టౌన్ బ్యాంక్ రకరకాల సేవలందిస్తూ వారి మన్ననలను పొందుతుందని చైర్మన్ రవీంద్ర చెప్పారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఖాతాదారులకు వచ్చిన ఓటీపీ, కార్డు పిన్ నెంబర్ గాని బ్యాంక్ నుండి ఎవరు ఫోన్ చేసి అడిగినా ఆ నెంబర్లు చెప్పవద్దని రవీంద్ర సూచించారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, డైరెక్టర్లు సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్యనారాయణ, అయ్యగారి వెంకటేష్, ఎండి సుధీర్ కుమార్ సీఈవో సి సుగుణ రావు, బోర్డు మేనేజ్మెంట్ సభ్యులు నల్లమిల్లి జనార్ధన రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలోనే పలు హామీలును నెరవేర్చిన ఎన్డీఏ కూటమి



**కొత్తపేట జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ అబద్ధపు, అసత్యపు ప్రచారాలు చేస్తోంది. వెన్నుపోటు,యువత పోరు, రైతు బాట అంటూ అసత్య ప్రచారం చేస్తుంది వారి మాటలు ప్రజలు నమ్మకపోవడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే రూ.3000 నుండి 4000 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపుదల (గత వైసీపీ లా విడతలు, వాయిదాల వారిగా పెంచకుండా ఒకే సారి 1000 పెంచిన ఘనత, కూటమి ప్రభుత్వానిది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున "తల్లికి వందనం" సుమారు 67 లక్షల మందికి అందించి కుటుంబంలో ఎంతమంది బిడ్డలు ఉంటే అందరికీ 13,000.ప్రతీ చదువుకునే బిడ్డకు అందించిన (మిగతా 2 వేలు పాఠశాలల అభివృద్ధి సంక్షేమానికి) ఘనత కూటమి ప్రభుత్వానిదే రాష్ట్ర వ్యాప్తంగా 200 పైచిలుకు పేదలు ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ లు పునః ప్రారంభించింది కూటమి ప్రభుత్వం రైతన్నల భూములు దోచుకోవడానికి గత వైసీపీ ప్రభుత్వం అమలలోకి తెచ్చిన దుర్మార్గపు"ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేసిన" ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకి 20,000 కూటమి ప్రభుత్వం ఈ నెల్లో అందించడం జరుగుతోంది.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోనే నేరుగా రైతన్నల ఖాతాలుకు డబ్బు జమ చేసిన రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.మత్స్యకార భరోసా 10,000 గత ప్రభుత్వం అరకొరగా ఇస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతీ మత్స్యకార కుటుంబాలకు సంవత్సరానికి 20,000 ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, 16 వేలు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సిద్ధమవుతూ,పరిశ్రమల స్థాపన ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పనతో యువతకు, నిరుద్యోగులకు భవిష్యత్ భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మహిళా సోదరీమణులకు ఎన్నికలో ఇచ్చిన "ఉచిత గ్యాస్ (సంవత్సరానికి మూడు సిలిండర్లు )కార్యక్రమం అమలు చేస్తుంది కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుండి మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు"ఇవి కాక ప్రతి నెల ఖచ్చితంగా ఉద్యోగ వర్గాలకు,పెన్షన్ దారులకు,ఒకటో తారీకునే వేతనాలు,గత వైసీపీ ఎగ్గొట్టిన వారి బెనిఫిట్స్ మొత్తంగా ఇప్పటివరకు 7233 కోట్లు పైబడి చెల్లింపులు త్వరలోనే మిగిలిన వారి న్యాయమైన బకాయిలు చెల్లింపు.అన్ని వర్గాల సంతోషమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. విద్యార్థులకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు ఇప్పటి వరకు 1,388 కోట్లు రూపాయలు కాలేజీలకు చెల్లించడం జరిగిందని, విద్యా వ్యవస్థను రాష్ట్రంలో అన్నింటా అగ్రగామిగా నిలపాలనే తపనతో రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంపు తో ప్రజలకు కరెంట్ షాకులు కొట్టింది, ఆ చార్జీలు పెంపు భారం 12,000 కోట్లు కూటమి ప్రభుత్వం భరిస్తుంది.చెత్తపన్ను రద్దుచేసిన ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం నాసిరకం మద్యంతో అనారోగ్య ఆంధ్రప్రదేశ్ చేయడమే కాకుండా మద్యం పేరుతో కోట్లు దండుకున్న వైసిపి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, నిరుద్యోగ యువతను అన్ని విధాలుగా మోసం చేసింది గత వైసిపి ప్రభుత్వం గుంతలు,గోతులుతో రాష్ట్రాన్ని గోతులలోకి నెట్టిన ప్రభుత్వం వైసీపీ సుందరమైన రోడ్లు వేసి నవ్యాంధ్రకు పరిశ్రమలు కోసం పరితపిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ప్రమాదాలు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం. చేయాల్సింది ఇంకా ఉంది, సమయం ఉంది.సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం.ప్రజలు ఆశలకు, ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా రంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఘనతను గర్వంగా చెప్పుకుందాం విష ప్రచారాలు,అబద్ధపు మాటలు మాటాడుతున్న వైసీపీ వారు చెప్పాలి. ఇవన్నీ కూటమి ప్రభుత్వం చేయలేదా!మాట తప్పి, మడమ తిప్పామా ! ఇవన్నీ కళ్ళుండి చూడలేక,చెవులు ఉండి వినలేక వినలేని పార్టీగా వైసీపీ వారు ఉన్నారా!రాష్ట్ర ప్రజలుకు, యువతకు సమాధానం చెప్పాలి అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి.కాసా విజయసాగర్ కొత్తపేట నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు తెలియజేశారు.

## లేబర్ ఇన్స్పెక్టర్ స్పెషల్ డ్రైవ్...

**బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత....**



**మండపేట... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట, కపిలేశ్వర పురం మండలాల పరిధిలో బాలకార్మికులను గుర్తించుటకు ప్రత్యేక బృందం నేడు పర్యటించింది. బృందంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కాశి శివ నాగ మల్లేశ్వరరావు పర్యవేక్షణలో విద్యశాఖ సి ఆర్ పి శేషగిరిరావు, ఏఎస్ఐ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు, అలెర్ట్ నాగో నుంచి జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, శ్రమ సంస్థ దుర్గారావు తదితర సభ్యులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలు,సంస్థలలో బాలకార్మికులను నిర్మూలించుటకు దుకాణదారులు సహకరించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను వ్యాపార షాపుల్లోను, సంస్థల్లో గాని వారిచేత పనులు చేయించడం చట్టరీత్య నేరమన్నారు. చదువుకోవాల్సిన వయస్సు లో బాల కార్మికులుగా తయారుచేయాడమనేది నేరం కనుక షాపు యజమానులు బాల కార్మికులను ప్రోత్సాహించరాదని హెచ్చరించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మరియు బృందం వ్యాపార యజమానులకు చట్టం గూర్చి వివరించి సహకరించమని తెలియచేశారు. .బాలకార్మికుల చట్ట ప్రకారం బాలలను పనిలోకి అనుమతించిన యబై వేలు జరిమానా మరియు జైలు శిక్షకు కు గురి అవుతారని బాల కార్మిక చట్టం లోని సెక్షన్ 3, 3%ఖ% కింద కోర్టులో కేసు దాఖలు చేయబడు తుందని పేర్కొన్నారు. బాలకార్మికుల నిర్ములనే ధ్యేయంగా కార్మిక శాఖ కృషి చేస్తున్నదని యజమానులందరు సహకరించమని, బాల కార్మికులకు ప్రవేశం లేదని బోర్డులు పెట్టమని యజమానులను కోరారు.నేటి బాలలే రేపటి పౌరులు. కావున యజమానులు చట్టం ను ఆమలుచేయమని, బాలకర్మిక రహితముగా మండపేట, కపిలేశ్వరపురం, మండలాల షాపు వ్యాపారస్తుల యజమానులకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చట్టంపై అవగాహన కల్పించారు.

# ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే విద్యార్థులకు అవగాహన సదస్సు





**కొత్తపేట జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్ :** మాదక ద్రవ్య ప్రలోభాలకు యువత గురి కాకూడదు ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ.రావులపాలెం టౌన్ సి.ఐ, ల భాగస్వామ్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అబ్యూస్ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం టి.ఎస్.ఎన్. బి ఫంక్షన్ హాల్ నందు మాదక ద్రవ్యాలపై రావులపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సి.ఐ శేఖర్బాబు,కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ కాత్యాయని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ సి.ఐ శేఖర్బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నాయని అభంశుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్ కు బానిస అవుతున్నారన్నారు. ఈ ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు నేటి నుంచే పోరాటం మొదలు పెట్టాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించడంలో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ కాత్యాయిని మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా కూడా యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు . పిల్లలకు చిన్ననాటి నుంచి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అంతా కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన పెంచాలని అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్యపరమైన, మానసికపరమైన నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సే నో టూ డ్రగ్స్ వంటి నినాదాలతో మాదక ద్రవ్యాలపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలేయ మార్పిడి చికిత్స నిమిత్తం బాధితునికి రూ.50వేలు అందించిన వంటిపల్లి పాపారావు



**కొత్తపేట జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన అమలాపురపు వీరభద్రం గత కొన్నాళ్లుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. లివర్ మార్పిడి చికిత్స నిమిత్తం రూ.35లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేశారు. వీరభద్రం వైద్యఖర్చుల నిమిత్తం ఆలమూరు,ప్రముఖ పారిశ్రామికవేత్త,దానశీలి వంటిపల్లి పాపారావు రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు.వీరభద్రం త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాపారావును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో అమలాపురపు నితీష్, మల్లవరపు మల్లేశ్వరరావు, పసలపూడి మెహర్ బాబా, మండ ఫణీంద్ర,శ్రీను, పాండ్రకుల నాగసురేష్, అమరనాథ్, సత్యనారాయణ,గణేష్, శివాజీ, పసలపూడి వీరన్న, సత్యనారాయణ,రాజేంద్ర ప్రసాద్,బ్రహ్మాజీరావు, మల్లవరపు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ర్యాలీ రాఘవ పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా 11 కంపెనీలు జాబ్ మేళా నిర్వహించగా 513 మంది పాల్గొనగా 192 మందికి సెలెక్ట్



**కొత్తపేట జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట కాపు కళ్యాణ మండపం నందు కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు పిలుపు మేరకు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి వారు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ చుట్టుప్రక్క ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులు భారీగా పాల్గొన్నారు ఈ జాబ్ మేళా నందు 11 కంపెనీలు జాబ్ మేళా నిర్వహించగా సుమారు 513 మంది పాల్గొనగా 192 మందికి సెలెక్ట్ అయ్యారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు,ముత్యాల బాబ్జి,గనిశెట్టి వీరేష్, బండారు సందీప్,బూసి జయలక్ష్మి భాస్కరావు,బీర ఇస్సాక్,యల్లమిల్లి జగన్మోహన్,ధరాణాల రామకృష్ణ,కాస సాగర్, కడలి భీమేశ్వరావు,విల్లా మారుతి,డీ.హరిశేషు,వి వసంత లక్ష్మీ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, జి రమేష్ వికాస జిల్లా మేనేజర్,కె రాజేంద్ర ప్రసాద్ ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి స్టాఫ్ మరియు సీడ్ ఏపీ స్టాఫ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎమర్జన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి సమ్ విదాన్ హత్య దివాస్.

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి**



కొత్తపేట జూన్ 25.విశ్వం వాయిస్ న్యూస్.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి దేశం లో ఎమర్జన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి అయ్యాయని పాలూరి సత్యానందం చెప్పారు. ఎమర్జెన్సీ చీకటి రోజులకు ఏభై ఏళ్లు ఆనాటి చీకటి రోజులు ప్రతి ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ఎమర్జెన్సీలో సుమారు లక్షమందిని అన్యాయంగా అరెస్టు చేసారన్నారు. 1975 నుండి 1977 వరకు 21 నెలల వ్యవధి లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 (1) అధికరణంలో అంతర్గత కల్లోల స్దితిని ఉద్దేశించి అప్పటి ప్రెసిడెంట్ పక్రృద్దీన్ ఆలీ అహ్మద్ ద్వారా ఎమర్జెన్సీ ప్రకటించారన్నారు. రాజకీయ ప్రత్యర్థులను, అమయాకులను జైలుపాలు చేయడం,ఎన్నికల నిలిపివేసి పౌర హక్కుల నిలిపివేయడానికి, పత్రికలను నిలిపివేసారన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పమైన కాలాల్లో ఎమర్జెన్సీ ఒకటనీ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## శ్రీ శనీశ్వర (మందేశ్వర) స్వామి వారి దేవస్థానం నూతన సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి గా డి.సురేష్ బాబు



**కొత్తపేట జూన్ 25. విశ్వం వాయిస్ న్యూస్.** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నూతన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గా డి.సురేష్ బాబు ఛార్జ్ తీసుకున్నారని,భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని,దేవస్థానం విస్తృత ప్రచారమునకు ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ పూర్తి సహకారం అందించి ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమర్జెన్సీ డే చీకటి అధ్యాయం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం లో స్థానిక ప్రెస్ క్లబ్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఎమర్జెన్సీ డే చీకటి అధ్యాయం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా పాల్గొని మాట్లాడుతూ 50 సంవత్సరాలు క్రితం 1975 జూన్ 25 న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ డే విధించి చీకటి అధ్యాయానికి తెర దీశారని అన్నారు. అప్పుడు సుమారు లక్ష మందిని అరెస్టు చేసి అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారన్నారు. పౌర హక్కులను సర్వ నాశనం చేశారన్నారు. 21 నెలల కాలంలో ప్రజలు దౌర్భాగ్య పరిస్థితి అనుభవించారన్నారు. ఆరోజు భారత స్వాతంత్ర్య సమరవీరుల కలలన్నీ కల్లలైపోయాయి. అనేకమంది త్యాగాల ఫలితంగా సాధించకుండా స్వేచ్ఛ స్వాతంత్రంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఎమర్జెన్సీకి గల కారణాలు తెలియజేశారు. 1971లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్లోని రాయబలేరి నియోజకవర్గ నుంచి పార్లమెంట్ కి ఎన్నికయింది. అయితే ఆ ఎన్నికలలో ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడినందుకు ఆమె ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చింది ఇందిరా గాంధీ నియంత్రత్వానికి కలిగిన తొలి అఘాతం అది. ఎన్నికలలో నిబంధనలకు మించి ధనాన్ని వెదజల్లారని ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకుని ప్రచారం నిర్వహించారని రాజనారాయణ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్ మోహన్ లాల్ సిన్హా విచారించారు. 1975 జూన్ 12వ తేదీన ఇందిరా గాంధీ ఇంటికి చెల్లదంటూ కోర్టు సంచలనం తీర్పు ప్రకటించారు. ఇందిరాగాంధీ రెండు రకాలుగా అక్రమాలకు పాల్పడిందని జస్టిస్




సిన్హా తన 258 పేజీలో జడ్జిమెంట్లో పేర్కొన్నారు. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆమె సుప్రీంకోర్టులో అప్పిలు చేసుకుంది. ఇందిరాగాంధీ విజ్ఞప్తిని పరిశీలించిన సుప్రీంకోర్టు ఆమెకు 20 రోజులు గడువు ఇచ్చింది. అప్పుడే జరిగిన గుజరాత్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని ఓడించి జనతా ఫ్రంట్ కు పట్టం కట్టారు. పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయిన ఇందిరాగాంధీకి నైతికంగా ప్రధానిగా కొనసాగే అర్హత లేదు. కానీ ఆమె రాజీనామా చేయడానికి అంగీకరించలేదు. జూన్ 25వ తేదీ సాయంత్రం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన జరిగిన సభలో జయప్రకాశ్ నారాయణ్ గడిచిన 13 రోజుల్లో జరిగిన పరిణామాలు వెల్లడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించి తాను ప్రధానిగా కొనసాగడానికి ఏదో ఒకటి చేయక తప్పదని ఇందిరాగాంధీ నిర్ణయించుకుంది. ఆ సమాలోచన ఫలితం ఎమర్జెన్సీ –అంతరంగిక అత్యవసర పరిస్థితి విధించాలన్న నిర్ణయం తీసుకున్నారు. 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి 11 గంటలకు రాష్ట్రపతి ఫ్రక్రుద్దీన్ అలీ ఎమర్జెన్సీ విధిస్తూ జారీ చేసే ఆదేశంపై సంతకం చేశారు. అర్ధరాత్రి నుంచి అరెస్టులు ప్రారంభమయ్యాయి. పౌర హక్కులు హరించబడ్డాయి. తెల్లవారేలోపు 400 మంది ప్రతిపక్ష నేతలను అరెస్టు చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థలో క్రియాశీల సభ్యులను తెల్లవారిలోగా అరెస్టు చేయాలని దేశమంతా ఆదేశాలు జారీ అయ్యాయి. 26వ తేదీన ఆంధ్రప్రదేశ్లో అరెస్టులు ప్రారంభ మయ్యాయి. దేశమంతా ఒక భయానక వాతావరణం ఏర్పడింది. 1975 జూలై 4న ఆర్ఎస్ఎస్ ప్రైవేట్ నిషేధం విధించారు. లోక్ సంఘర్ష సమితి ఆధ్వర్యంలో కేసు వ్యాప్తంగా వ్యక్తిగత, సామూహిక సత్యాగ్రహాలు జరిగాయి. 1977 మార్చి 16, 17, 19 తేదీలలో దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. మార్చి 21న ఫలితాలు వెలువడ్డాయి. ప్రజలు కాంగ్రెస్ ను ఓడించారు. జనతా పార్టీ అఖండ విజయం సాధించింది. 1977 మార్చి 22 న ఎమర్జెన్సీ తొలగించబడింది. ఆర్ఎస్ఎస్ పై నిషేధం తొలగిస్తున్నట్లు ప్రకటన వెలబడింది. 1977 మార్చి 24 న మొరార్జీ దేశాయ్ ను ఏకగ్రీవంగా ప్రధానిగా ఎన్నుకున్నారు. భారతదేశ చరిత్రలో చీకట్లు తొలగి వెలుగులు నింపారు అని వేమా అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, పూర్వపు జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, తమనంపూడి రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, ఇల్ల సత్యనారాయణ, పర్యావరణం జిల్లా కన్వీనర్ మోకా వెంకట సుబ్బారావు, జనసేన నాయకులు కల్వకలను తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధ తయారీలో భారత్ మార్క్..

# పెరుగుతున్న తయారీ కేంద్రాలు

ఒకప్పుడు రష్యా, అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి రక్షణ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడిన భారతదేశం ప్రస్తుతం స్వయం సమృద్ధి పొందుతున్న సైనిక శక్తిగా అభివృద్ధి చెందుతోంది. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల వల్ల దేశంలో ఇప్పుడు దాని సొంత ట్యాంకులు, క్షిపణులు, ఫైటర్ జెట్‌లు, ఫిరంగి, జలాంతర్గా ములను ఉత్పత్తి చేస్తున్నారు. రక్షణ సామర్థ్యాల్లో భారత వృద్ధిని తెలియజేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో హైదరాబాద్, పూణే, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్‌ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్



సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్‌ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది. దీనిని 'స్వదేశీ బోఫోర్స్' అని పిలుస్తారు. అలాగే హైదరాబాద్‌లో డీఆర్‌డీఓ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సంయుక్తంగా ఆకాశ్ మరియు నాగ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఆకాశ్ క్షిపణి వాయు రక్షణ కోసం రూపొందించారు. బ్రహ్మోస్ క్షిపణి ప్రారంభంలో భారత దేశం, రష్యా మధ్య జాయింట్ వెంచర్ అయినప్పటికీ ఇప్పుడు దీనిని దేశీయంగా తయారు చేస్తున్నారు. భారతదేశపు మొట్ట మొదటి స్వదేశీ విమాన వాహక నౌక, ఐఎన్ఎస్ విక్రాంత్, కొచ్చిలో నిర్మించారు. అదనంగా విశాఖపట్నంలో నిర్మించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌ను స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. భారతదేశం సముద్రంలో సూపర్ పవర్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చండీగఢ్, కాన్పూర్‌లోని ఆయుధ కర్మాగారాల్లో ఇప్పుడు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, ఏకే-203, కార్బైన్‌ల వంటి చిన్న ఆయుధాలను తయారు చేస్తున్నారు.

# దిగివస్తున్న బంగారం ధరలు!

బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా.. తులం పసిడి ధర లక్ష మార్కు దాటి పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే బంగారం ధర రెండు రోజుల నుంచి దిగివస్తూ కాస్త ఊరటనిస్తోంది. కాగా.. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి. అయితే.. బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. వీటి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. జూన్ 25 2025 బుధవారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,210 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,940 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,08,900లుగా ఉంది. బంగారం తులంపై రూ.10, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. అయితే.. ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,210 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,940 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర



రూ.1,18,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,210 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,940లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,18,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,360, 22 క్యారెట్ల ధర రూ.91,090 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,08,900లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,210, 22 క్యారెట్ల ధర రూ.90,940 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,08,900లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,210 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,940 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,18,900 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,210, 22 క్యారెట్ల ధర రూ.90,940 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,08,900 లుగా ఉంది.

## అనుమతి లేని సెల్ టవర్ నిర్మాణం...

సెల్ టవర్ కంపెనీతో ఎంపీడీవో కుమ్మక్కు...

ఎస్సీ కాలనీలో అనుమతిలేని పనులపై సర్పంచ్ ఆగ్రహం...




**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల అభిప్రాయం లేకుండా అధికారుల అండదండలతో తమ గ్రామంలో సెల్ టవర్ ను దౌర్జన్యంగా ఏర్పాటు చేస్తున్నారని ఏడిద సీతానగరం గ్రామ సర్పంచ్ వరదా చక్రవర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ మొబైల్ కంపెనీ నిర్మిస్తున్న సెల్ టవర్‌కు పంచాయతీ తీర్మానం, గ్రామ సభ ఆమోదం లేకపోయినప్పటికీ అధికారులు నిర్మాణానికి అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. చక్రవర్తి మాట్లాడుతూ టవర్ నిర్మాణానికి గ్రామస్థుల అనుమతి అవసరమన్నారు. కానీ ఎంపీడీవో కే సత్యనారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి టవర్ నిర్వాహకులతో కుమ్మక్కై ప్రజల అభిప్రాయాన్ని విస్మరించారని పేర్కొన్నారు. ఎంపీడీవో ముడుపులు అందుకుని టవర్‌కు అనుమతి ఇచ్చారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానన్నారు. తాను ఎంపీడీవోను ఫోన్‌లో సంప్రదించగా బాధ్యతా రాహిత్యమైన సమాధానం ఇచ్చారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాలకు హానికరమైన సెల్ టవర్ నిర్మాణాన్ని నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు. పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం, గ్రామ పంచాయతీలో ప్రజా సభలో తీర్మానం లేకుండా టవర్ నిర్మాణం చెల్లదని స్పష్టం చేశారు. అలాగే భారత టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్) మార్గదర్శకాలు ప్రకారం టవర్ నిర్మాణానికి సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి అన్నారు. అలాంటిది ఎటువంటి అనుమతులు లేకుండా టవర్ నిర్మాణం చేస్తుంటే తాయిలాలు అందుకున్న అధికారులు మిన్నకుండి పోయారన్నారు. గత పది సంవత్సరాలుగా వివిధ టవర్ కంపెనీలు గ్రామంలో నిర్మాణానికి ప్రయత్నాలు చేసారని, అయితే గ్రామస్తులు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఆపివేసారన్నారు.

## పరశురాముడిని పరామర్శించిన కిమ్స్ చైర్మన్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



**అంబేద్కర్ కోనసీమజిల్లా** కిమ్స్ హాస్పిటల్ లో గుండె సంబందించిన సమస్యతో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాలమహానాడు నాయకుడు పెయ్యిల పరశురాముడుని మాజీ శాసనమండలి సభ్యులు కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ కే.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) పరామర్శించారు. ప్రస్తుతం ఎలా ఉంది అని యోగక్షేమాలు అడిగి త్వరగా కోలుకోవాలన్నారు. మరియు పరశురాముడుకి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కి సూచించారు. చైర్మన్ వెంట సురేష్, కిమ్స్ ఏ ఒ రఘు ఉన్నారు.

## రుణ డిమాండ్‌లో మందగింపు

## రిటైల్ క్రెడిట్‌లో 5 శాతం తగ్గుదల

రుణాలు జారీలో మందగింపు చోటు చేసుకుంది. ఈ ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిటైల్ రుణాల జారీలో 5 శాతం తగ్గుదల చోటు చేసుకుందని ట్రాన్స్‌యూని యన్ సిబిల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ముఖ్యంగా గృహ రుణాలు, క్రెడిట్ కార్డుల వ్యయాలు తగ్గాయని విశ్లేషించింది. మరోవైపు అన్‌సెక్యూర్డ్ రుణాల్లో మాత్రం 30 శాతం పెరుగుదల ఉండటం ఆందోళకరం. గడిచిన మార్చి త్రైమాసికంలో గృహ రుణాల్లో సంఖ్యా పరంగా 7 శాతం పతనం చోటు చేసుకోగా.. విలువ పరంగా 1 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఆస్తుల రుణాల్లోను వరుసగా 1 శాతం, 15 శాతం చొప్పున మందగిస్తుంది. విలువ పరంగా క్రెడిట్ కార్డుల వ్యయాలు ఏకంగా 32 శాతం క్షీణించాయి. ద్విచక్ర వాహన రుణాలు సంఖ్యా పరంగా 1 శాతం తగ్గగా.. విలువ పరంగా 2 శాతం పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలు విలువ పరంగా 6 శాతం పెరిగాయి. వాహన రుణాలు 1 శాతం, కన్స్యూమర్ డ్యూరెబుల్స్ రుణాలు 6 శాతం చొప్పున పెరిగాయని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ వెల్లడించింది. ”ముఖ్యంగా యువ రుణ గ్రహీతలతో నెమ్మదిస్తున్న క్రెడిట్ డిమాండ్, వినియోగ రుణాల డిమాండ్‌పై ప్రతికూలను ప్రతిబింబిస్తుంది.

## ఇండిగో అదిరిపోయే ఆఫర్..

## కేవలం రూ.1,499కే విమాన టికెట్

ఆసియాలోని అతిపెద్ద విమానయాన సంస్థల్లో ఒకటైన ఇండిగో మంగళవారం తన వార్షిక "మాన్‌సూన్ సేల్"ను ప్రకటించింది. దేశీయ విమాన టిక్కెట్ల ధర రూ.1,499. అంతర్జాతీయ విమాన టిక్కెట్ల ధర రూ.4,399. ఈ పరిమిత కాల అమ్మకం ఇండిగో దేశీయ, అంతర్జాతీయ విమానాలలో ప్రయాణించే ప్రయాణికులు ఎంచుకున్న వివిధ రకాల యాడ్-ఆన్‌లపై ప్రత్యేక తగ్గింపులను కూడా అందిస్తుంది. ఈ సంవత్సరం జూలై 1 - సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణానికి జూన్ 24 - జూన్ 29 మధ్య చేసిన బుకింగ్‌లకు ఈ ఆఫర్ చెల్లుబాటు అవుతుంది. ఈ సేల్ ప్రారంభమయ్యే వరకు కస్టమర్లు అన్నీ కలిసిన వన్-వే దేశీయ విమానాలను రూ.1,499 నుండి ప్రారంభ ధరలతో, అంతర్జాతీయ విమానాలను రూ.4,399 నుండి ప్రారంభ ధరలతో బుక్ చేసుకోవచ్చు. అదనపు సౌకర్యం, అదనపు లెగ్‌రూమ్ కోసం ప్రయాణికులు

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com